# జనవాహిని




## టాటా ఈవీ ప్రియులకు గుడ్ న్యూస్..

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -78 మంగళవారం 9-1-2024 పేజీలు -4. వెల రూ.2/-

## కాంగ్రెస్‌లో అనూహ్య మార్పులు



- మళ్లీ చురుకుగా సీనియర్ నేతలు
- రాజమండ్రిలో ప్రత్యక్షమైన లగడపాటి
- ఉండవల్లి హర్షకుమార్‌లతో భేటీ
- వారు పోటీచేస్తే మద్దతుగా నిలుస్తానని ప్రకటన
- తను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానని వెల్లడి

వివరాలు 2లో

## కాళేశ్వరంపై బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు

- విచారణను అడ్డుకునే ప్రయత్నాలు
- సిబిఐ విచారణ డిమాండ్ వెనక కుట్ర
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపణ



2లో

## జగన్ పాలనలో అందరికీ కష్టాలే

- రైతులపట్ల పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించారు

-మాజీ మంత్రి పరిటాల సునీత ఆరోపణ




వివరాలు 2లో

# ఎఫ్‌సిఐకి బియ్యం పంపిణీని

ఈ నెల 31వ తేదీలోగా లక్ష్యం పూర్తి చేయాలి.

పీడీఎస్ బియ్యం అక్రమ తరలింపుపై చర్యలు

కలెక్టర్లు, పౌర సరఫరాల అధికారులతో మంత్రి, సీఎస్ వీడియో కాన్ఫరెన్స్.



హైదరాబాద్,జనవరి8 జనవాహిని

ఈ నెలాఖరులోపు భారత ఆహార సంస్థకు బియ్యం పంపిణీని వేగవంతం చేయాలని పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పౌర సరఫరాల కమిషనర్ డిఎస్ చౌహాన్, ఇతర అధికారులతో కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల సంస్థ, ఎఫ్‌సిఐ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కస్టమ్ మిల్లింగ్‌ను వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని, రైస్ మిల్లర్ల ద్వారా బియ్యం ఎఫ్‌సిఐకి అందజేయాలని అన్నారు, పౌర సరఫరాల శాఖ నుండి ఎఫ్‌సిఐకి పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యంపై



## ఆరుగ్యారెంటీల అమలుకు

# కేబినేట్ సబ్‌కమిటీ

మిగతా 2లో పేజీలో



- ఆరు గ్యారెంటీలపై సచివాలయంలో సిఎం రేవంత్ సమీక్ష
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఏర్పాటు
- వందరోజుల్లో హామీల అమలుకు కట్టుబడి ఉన్నామన్న మంత్రులు

హైదరాబాద్,జనవరి8 జనవాహిని

: ఆరు గ్యారెంటీల అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. సబ్ కమిటీకి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చైర్మన్‌గా వ్యవహరించ నున్నారు. సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యవహరించనున్నారు. ప్రజాపాల నపై సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీల అమలుపై చర్చించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామిన కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వాటి అమలు కోసం సబ్ కమిటీని వేసినట్లు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిజమైన లబ్దిదారులకు అభయహస్తం పథకాలు అందిస్తామన్నారు. ఎన్నికల హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇదిలా ఉండగా.. డిసెంబర్ 28 నుంచి ఈ నెల 6 వరకు ప్రజాపాలనలో రాష్ట్రవ్యాప్తంగా 1,24,85,383 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఐదు పథకాల కోసం 1,05,91,636 దరఖాస్తులు రాగా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై 19,92,747 దరఖాస్తులు వచ్చాయి. 16,392 పంచాయతీలు, 710 మున్సిపల్ వార్డుల్లో



## తుది ఓటర్ల జాబితా సిద్ధం

- డిసెంబర్ 9 వరకు వచ్చిన దరఖాస్తుల పరిష్కారం
- మిగతావి ఈనెల 12లోగా పరిష్కరిస్తాం
- ఇంటింట సర్వేతో అర్హుల గుర్తింపు
- దురుద్దేశ్యపూర్వక దరఖాస్తుదారులపై కేసులు
- ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా

## మున్సిపల్ కార్మికుల

# సమ్మె ఉధృతం

- కలెక్టరేట్ ఎదుట ఆందోళనతో ఉద్రిక్తం

-సిఐటియూ ఆద్వర్యంలో కార్మికుల ఆందోళన

-నేతలను ఎక్కడిక్కడే అరెస్ట్ చేసిన పోలీసులు




విజయవాడ,జనవరి8జనవాహిని సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన కలెక్టరేట్ ఆందోళన విజయవాడలో ఉద్రిక్తతలకు దారి తీసింది. బందర్ రోడ్డులో మున్సిపల్ కార్మికుల డిమాండ్ల కోసం చేస్తున్న సమ్మె భాగంగా సోమవారం కలెక్టరేట్ ముట్టడికి యత్రించారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేయడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. సిపిఎం నేత సిహెచ్.బాబురావుతో పాటు పలువురు కార్మిక నేతలను, మహిళలను పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని పోలీసులు వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మున్సిపల్ యూనియన్ గౌరవాద్యక్షుడు కాశీనాథ్ తదితర నాయకులు గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ కు తరలించగా, కొందరిని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ చేసిన మరికొంతమంది కార్మికులను హనుమాన్‌పేట కళ్యాణ మండపంలో పెట్టారు. అయినా వారి ఆందోళన కొనసాగింది. వైసీపీ ప్రభుత్వ దౌర్జన్యాన్ని నేతలు తీవ్రంగా ఖండించారు. ఆందోళన ఆపేది లేదని, కొనసాగిస్తామని నేతలు హెచ్చరించారు. కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని జరిగిన నిరసన కార్యక్రమాన్ని నిర్భంధంతో అణచవేసే చర్యలు మానుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సమస్యల పరిష్కారం కోసం చలో కలెక్టరేట్

- మిగతా 2లో పేజీలో




# మరోమారు అక్కసు వెళ్లగక్కిన కెటిఆర్

## కాంగ్రెస్‌వి 420 హామీలంటూ విమర్శలు

హైదరాబాద్,జనవరి8జనవాహిని

మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ మరోమారు నోరు పారేసుకున్నారు. అధికారం పోవడంతో అక్కసు వెళ్లగక్కుతూనే ఉన్నారు. కాంగ్రెస్ ఇచ్చినవి 6 గ్యారంటీలు కాదు... 420 హామీలని ఫైరయ్యారు. గతంలోనే ఓ బుక్‌లెట్ విడుదల చేసి తన అక్కసు చాటుకున్న కెటిఆర్ తాజాగా మరోమారు నిజామాబాద్ పార్లమెంట సెగ్మెంట్ సమీక్షలో సైతం ఇదే విషయం ప్రకటించారు. కాంగ్రెస్ హామీలపై తన అక్కసు వెళ్లగక్కారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవడానికి అడ్డగోలుగా హామీలను ఇచ్చిందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ చాలా హామీలపై మాట దాటేస్తుందని కేటీఆర్ విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా నిరుద్యోగ భృతి

- మిగతా 2లో పేజీలో

# ఆరుగ్యారెంటీల అమలుకు కేబినెట్ సబ్‌కమిటీ



(మొదటి పేజీ తరువాయి)

ప్రజాపాలన గ్రామసభలను జరిగాయి. హామీల అమలులో ఎన్నికల కోడ్ వచ్చే వరకు టైం పాస్ చెయ్యబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అభయహస్తం హామీలకు సంబంధించి 1.05 కోట్ల దరఖాస్తులు వచ్చాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ప్రతి గ్రామం నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. ప్రజాపాలనపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష ముగిసిన అనంతరం పొంగులేటి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 40 రోజుల్లో నెరవేరుస్తామని ఎక్కడా చెప్పలేదని మంత్రి స్పష్టం చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం 30వేల మంది ఆపరేటర్లతో డేటా ఎంట్రీ వేగంగా జరుగుతోందన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కమిటీ ఛైర్మన్‌గా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవహరించనున్నట్లు చెప్పారు. కమిటీ సభ్యులుగా తాను, మంత్రి శ్రీధర్‌బాబు ఉంటామని వివరించారు. నిజమైన లబ్దిదారులకు అభయహస్తం పథకాలు అందజేస్తామని స్పష్టం చేశారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చాం.. చేసి తీరుతామ న్నారు. ఆరు పథకాల అమలుకు సబ్ కమిటీని ప్రకటించామని చెప్పారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సబ్ కమిటీ ఛైర్మన్ గా ఉంటారని చెప్పారు. ఆరు పథకాలు ప్రజలకు అందించే బాధ్యత సబ్ కమిటీదేనన్నారు. జనవరి 25 వరకు డేటా ఎంట్రీ జరుగుతుందన్నారు. నిజమైన అర్హులను గుర్తించాలనే తమ లక్ష్యమన్నారు. ప్రతిపక్షాలు విమర్శించడమే పనిగా పెట్టుకున్నాయని.. కారుకూతలు కూస్తే సహించేది లేదన్నారు. ప్రతిపక్షాలవి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయి..అసత్య ప్రచారాలను కాంగ్రెస్ సహించబోదన్నారు. ప్రజలకు ఆరు గ్యారంటీలను చేరువ చేయడం, అర్హులకు పథకాలు అందించడం కోసం ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆరు ఐదు గ్యారంటీల ఖోసం దాదాపు కోటి 25 లక్షలకు పైగా మంది అప్లై చేసుకున్నారు. ప్రభుత్వం ఈ దరఖాస్తులను జనవరి 17 వరకు ఆన్ లైన్ లో ఎంట్రీ చేయనుంది.

# ఎఫ్‌సిఐకి బియ్యం పంపిణీని త్వరగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఇటీవల ఢిల్లీ పర్యటనలో అక్కడ కేంద్ర ప్రభుత్వ అధికారులు పెద్ద మొత్తంలో బియ్యం కేటాయింపులు అడిగారని, అయితే డెలివరీలలో పనితీరు తక్కువగా ఉందని ఫిర్యాదు చేశారని వివరించారు. పౌర సరఫరాల సంస్థ జనవరి 31 నాటికి 7.83 లక్షల మెట్రిక్ టన్నుల వానాకాలం బియ్యం యాసంగి సీజన్‌కు 35 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరాలో ఆలస్యం జరుగకూడాదని అధికారులను ఆదేశించారు. దీని కోసం తెలంగాణ మిల్లర్లందరూ రాబోయే రోజులలో దాదాపు 42 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని డెలివరీ చేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. రైతుల నుంచి వరి ధాన్యాన్ని సేకరించి మిల్లర్లకు అందించేందుకు పౌరసరఫరాల సంస్థ రుణాలు తీసుకున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.

ఈ పెట్టుబడిని తిరిగి పొందడం అనేది మిల్లర్లు అవసరమైనంత నాణ్యతలో ఎఫ్‌సిఐకి బియ్యాన్ని పంపిణీ చేయడంపై ఆధారపడి ఉంటుందని ,జాప్యం జరిగితే కార్పొరేషన్‌కు పెద్ద ఎత్తున నష్టాన్ని కలిగిస్తుందని అన్నారు. గత 9-10 సంవత్సరాలలో రూ. 58,000 కోట్ల అప్పులు, రూ. 11,000 కోట్ల నష్టాల వలన సివిల్ సప్లైపై భారం పడిందని అన్నారు. ఆలస్యం చేయడం వలన అదనంగా దాదాపు రూ. 3,000 కోట్ల వార్షిక వడ్డీ భారం పడనుందని అన్నారు. సకాలంలో బియ్యం పంపిణీ చేయకుండా మిల్లర్లు పెద్దఎత్తున నిల్వలు ఉంచుకోవడం వల్ల లాభం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఎఫ్‌సీఐకి నిర్ణీత పరిమాణంలో సీఎంఆర్ బియ్యాన్ని పంపిణీ చేయడంలో జాప్యం చేయడం వల్ల భవిష్యత్తులో తెలంగాణకు కేటాయింపులపై తీవ్ర పరిణామాలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు. ఎఫ్‌సిఐకి సకాలంలో బియ్యం పంపిణీ చేసేందుకు విధానాలను మెరుగుపరచాలని, ప్రక్రియను క్రమబద్ధీకరించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

ఃల్లా కలెక్టర్లు, అధికారులకు విజ్ఞప్తి చేస్తూ, రైతులకు, రాష్ట్ర ఆర్థిక మరియు పౌర సరఫరాల కార్పొరేషన్ యొక్క భవిష్యత్తు కోసం బియ్యం పంపిణీకి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. లక్ష్యం గడువుకు 21 రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున, లక్ష్యాన్ని సాధించడానికి రోజు వారీ లక్ష్యాలను నిర్దేశిరచుకోవాలని ఆయన ప్రతిపాదించారు. దీనికి తోడు పీడీఎస్ బియ్యం నాణ్యత లోపించడంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రాలు కిలో రూ.39కి కొనుగోలు చేసిన బియ్యాన్ని రీసైకిల్ చేయడం లేదా ఇతర అవసరాలకు మళ్లించడం జరుగుతోందని ఆయన గుర్తించారు. పేదలను చేరుకోవడంలో ణిజ్యీకరణను నిరోధించడంలో దాని ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. అధిక ధరలకు ఎగుమతి చేసేందుకు మిల్లర్లు పీడీఎస్ బియ్యాన్ని పాలిష్ చేసి రీసైక్లింగ్ చేస్తున్నారనే వార్తలను ప్రస్తావించగా, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి కేసులను అత్యంత సీరియస్‌గా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఒక్కో బియ్యం బస్తాకు 4-5 కిలోల తక్కువ బియ్యం అందుతున్నట్లు రేషన్ షాపు యజమానుల నుంచి వచ్చిన ఫిర్యాదును కూడా మంత్రి ప్రస్తావించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రేషన్ షాపుల యజమానులు ఎందుకు నష్టపోవాల్సి వస్తుందని, దీనిపై విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బియ్యం సరఫరా విషయంలో ప్రతి జిల్లాలో ఇప్పటి వరకు ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలు, సాధించిన విజయాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్, ఇతర అధికారులు, జిల్లా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, తక్కువ కొనుగోళ్లు ఉన్న జిల్లాల్లోని కలెక్టర్లు ఎఫ్‌సీఐకి పంపిణీ చేసిన బియ్యం లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాపాలన లో వచ్చిన దరఖాస్తుల డాటా ఎంట్రీ లను ఆధార్, రేషన్ కార్డు లలోని సమాచారం ఆధారంగా నమోదు చేయడంలో జాగ్రత్త వహించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. ప్రజాపాలనలోని అభయహస్తం దారఖాస్తులన్నింటి డాటా ఎంట్రీని ఈ నెల 17 వ తేదీ లోగా పూర్తి చేయాలన్నారు. ప్రజాపాలన, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు, ముఖ్య కార్యదర్శులు సందీప్ కుమార్ సుల్తానియా, నవీన్ మిట్టల్, డీ.ఎస్. చౌహాన్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మె ఉధృతం

(మొదటి పేజీ తరువాయి)



కి వెళ్తున్న మున్సిపల్ కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వారికి మద్దతు తెలిపిన సిపిఎం నేతలు పి మధు, వి శ్రీనివాసరావు, సిహెచ్ బాబూరావు, తదితరులు. నిరవధిక సమ్మె 14 రోజులుగా చేస్తున్నా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడం లేదని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నంద్యాల జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. నంద్యాల, బేతంచెర్ల, డోన్, ఆత్మకూరు, ఆళ్లగడ్డ ,నందికొట్కూరు 500 మందిపైగా మున్సిపల్ కార్మికులు ధర్నాకు దిగారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు ధర్నా చేపట్టారు. గుంటూరు జిల్లా మున్సిపల్ కార్మికుల 14వరోజు నిరవధిక సమ్మెలో భాగంగా మార్కెట్ సెంటర్ నుండి గుంటూరు కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మునిసిపల్ కార్మికులు భైఠాయించారు. శానిటేషన్ వర్కర్ల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని సిఐటియు నాయకులు నందీశ్వర రావు డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కరించాలని శానిటేషన్ వర్కర్స్ చేస్తున్న సమ్మె సోమవారం 13వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా సోమవారం పిఠాపురం నగర పంచాయతీ కార్యాలయాన్ని శానిటేషన్ వర్కర్లు ముట్టడించారు. ఈ సందర్భంగా నందీశ్వర రావు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు యేసమ్మ లు మాట్లాడుతూ కనీస వేతనం ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని, చనిపోయిన వర్కర్ల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల ముందు జగన్ కనీస వేతనం ఇస్తానని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని హామీ నేటికీ హామీగానే ఉండిపోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న హెల్త్ అలివేన్స్ కోవిడ్ కాలంలో బకాయిలో ఉన్న ఆరు నెలల వేతనాలను తక్షణం విడుదల చేయాలని అంతవరకు సమ్మె విరమించేది లేదన్నారు.దీని పై కమిషనర్ ఎం సత్యనారాయణ మాట్లాడాతూ సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళుత అని స్థానికంగా ఉండే సమస్యల పరిష్కారం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్కర్స్ లోవబాబు,బి సత్యవతి,సిహెచ్ రామారావు,జి రాజులు, రాజమోహన్,రాములమ్మ, లక్ష్మి, పార్వతి, పైడిరాజు,సింహాచలం తదితరులు పాల్గొన్నారు. పార్వతీపురం, సాలూరు, పాలకొండ, మున్సిపాలిటీకి చెందిన కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మున్సిపల్ కార్యాలయం నుండి ప్రధాన రహదారి గుండా ర్యాలీగా కలెక్టరేట్ చేరుకొని కలెక్టరేట్ ముందు బైఠాయించి నేషనల్ కార్యక్రమం చేపట్టడం జరిగింది

## కాళేశ్వరంపై బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు

జగిత్యాల,జనవరి8 కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరక్కుండా బిఆర్ఎస్, బిజెపిలు ఒక్కటవుతున్నాయని, ఇందులోఅధికారుల పాత్ర కూడా ఉందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిఅన్నారు. అందుకే విచారణ జరక్కుండా సిబిఐ విచారణ జరగాలని బిజెపి సన్నాయి నొక్కులు నొక్కుతోందని అన్నారు. విచారణను బిజెపి కూడా జీర్ణించుకోలేక పోతోందని అన్నారు. ఇఎన్‌సి ముందుగా మురళీధర్ రావును తక్షణమే బాధ్యతల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరంపై న్యాయ విచారణను అడ్డుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీలు ఏకం అవుతు న్నాయని అన్నారు. సీబీఐ విచారణ కన్నా.. న్యాయ విచారణ గొప్పదని అన్నారు. అందుకే పారదర్శకంగా విచారణ జరిపేందుకే...జ్యూడిషియల్ ఎంక్వైరీ వేస్తున్నామని జీవన్ రెడ్డి అన్నారు. కాలేశ్వరం,యాదాద్రి, మిషన్ భగీరథలో 50వేల కోట్లకు మించి అవినీతి జరిగిందని జీవన్ రెడ్డి ఆరోపించారు.

# మున్సిపల్ కార్మికుల సమమె ఉధృతం

విజయవాడ,జనవరి8: సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన కలెక్టరేట్ ఆందోళన విజయవాడలో ఉద్రిక్తతలకు దారి తీసింది. బందర్ రోడ్డులో మున్సిపల్ కార్మికుల డిమాండ్ల కోసం చేస్తున్న సమ్మె భాగంగా సోమవారం కలెక్టరేట్ ముట్టడికి యత్రించారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేయడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. సిపిఎం నేత సిహెచ్.బాబురావుతో పాటు పలువురు కార్మిక నేతలను, మహిళలను పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని పోలీసులు వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మున్సిపల్ యూనియన్ గౌరవాద్యక్షుడు కాశీనాథ్ తదితర నాయకులు గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ కు తరలించగా, కొందరిని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ చేసిన మరికొంతమంది కార్మికులను హనుమాన్‌పేట కళ్యాణ మండపంలో పెట్టారు. అయినా వారి ఆందోళన కొనసాగింది. వైసీపీ ప్రభుత్వ దౌర్జన్యాన్ని నేతలు తీవ్రంగా ఖండించారు. ఆందోళన ఆపేది లేదని, కొనసాగిస్తామని నేతలు హెచ్చరించారు. కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని జరిగిన నిరసన కార్యక్రమాన్ని నిర్భంధంతో అణచవేసే చర్యలు మానుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సమస్యల పరిష్కారం కోసం చలో కలెక్టరేట్ కి వెళ్తున్న మున్సిపల్ కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వారికి మద్దతు తెలిపిన సిపిఎం నేతలు పి మధు, వి శ్రీనివాసరావు, సిహెచ్ బాబూరావు, తదితరులు. నిరవధిక సమ్మె 14 రోజులుగా చేస్తున్నా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడం లేదని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నంద్యాల జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. నంద్యాల, బేతంచెర్ల, డోన్, ఆత్మకూరు, ఆళ్లగడ్డ ,నందికొట్కూరు 500 మందిపైగా మున్సిపల్ కార్మికులు ధర్నాకు దిగారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు ధర్నా చేపట్టారు. గుంటూరు జిల్లా మున్సిపల్ కార్మికుల 14వరోజు నిరవధిక సమ్మెలో భాగంగా మార్కెట్ సెంటర్ నుండి గుంటూరు కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.

పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మునిసిపల్ కార్మికులు భైఠాయించారు. శానిటేషన్ వర్కర్ల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని సిఐటియు నాయకులు నందీశ్వర రావు డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కరించాలని శానిటేషన్ వర్కర్స్ చేస్తున్న సమ్మె సోమవారం 13వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా సోమవారం పిఠాపురం నగర పంచాయతీ కార్యాలయాన్ని శానిటేషన్ వర్కర్లు ముట్టడించారు. ఈ సందర్భంగా నందీశ్వర రావు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు యేసమ్మ లు మాట్లాడుతూ కనీస వేతనం ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని, చనిపోయిన వర్కర్ల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు.

# తుది ఓటర్ల జాబితా సిద్ధం

అమరావతి,జనవరి8 ఈ ఏడాది ఓటర్ల తుది జాబితా తయారీలో భాగంగా డిసెంబర్ 9 వరకు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించామని ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. ఆ తర్వాత వచ్చిన దరఖాస్తులను జనవరి 12లోపు పరిష్కరిస్తామని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గందరగోళం లేకుండా ఓటరు జాబితాను సవరించేందుకు కార్యాచరణ చేపట్టామని తెలిపారు. మృతి చెందిన ఓటర్లు, డూప్లికేట్ కేసులు, ఓటు బదిలీ దరఖాస్తులను ఇంటింటి సర్వే నిర్వహించి పరిష్కరించాం. అన్ని రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 5,64,819 పేర్లను అనర్హులుగా తేల్చాం. కొన్ని నియోజకవర్గాల్లో భారీ సంఖ్యలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేస్తున్నారన్న ఫిర్యాదులు వచ్చాయి. కాకినాడ నగరంలో ఫాం 7 ద్వారా గంపగుత్తగా ఓటర్లను చేరుస్తున్న 13 మంది, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో దురుద్దేశ పూర్వకంగా దాఖలు చేసిన ఆరుగురిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశామని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఐపీసీ, ఐటీ చట్టాల కింద కేసులు పెట్టాం. అక్కడ ఉల్లంఘనలకు పాల్పడిన 24 మంది బీఎల్‌వోలపై చర్యలు తీసుకున్నాం. పర్చూరులో 10 ఎఫ్‌ఐఆర్‌లను నమోదు చేశాం. జీరో డోర్ నంబర్లు, ఒకే ఇంటిలో 10 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న కేసుల్లో 97 శాతం మేర తనిఖీలు పూర్తి చేసి ఓటర్ల జాబితాను సవరించాం. ఒకే కుటుంబంలోని ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాలకు మారిపోయిన ఘటనలు విశాఖ, ఎన్టీఆర్ జిల్లాల్లో నమోదయ్యాయని ముకేశ్‌కుమార్ మీనా వివరించారు. ఓటర్ జాబితాలో అక్రమాలపై టీడీపీ ఇచ్చిన ప్రజెంటేషన్ లో ఉన్న వివరాల ఆధారంగా అక్రమాలపై చర్యలు తీసుకున్నామని ఏపీ సీఈవో టీడీపీకి లేఖ రాశారు. గత నెల 23వ తేదీన టీడీపీ ఇచ్చిన రిప్రజెంటేషన్‌పై తీసుకున్న చర్యలు లేఖలో వివరించారు. 2024 ఓటర్ల తుది జాబితా తయారీలో భాగంగా 2023 డిసెంబరు 9 వరకూ వచ్చిన వేర్వేరు దరఖాస్తులను పరిష్కరించాం. డిసెంబరు 9 తేదీ తర్వాత వచ్చిన 17,976 దరఖాస్తులను కూడా 2024 జనవరి 12 తేదీలోగా పరిష్కరిస్తాం. మృతి చెందిన ఓటర్లు, డూప్లికేట్ కేసులు, ఓటు బదిలీ దరఖాస్తులను ఇంటింటి సర్వే నిర్వహించి పరిష్కరించాం. అన్ని రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 14.48 లక్షల ఓటర్ల పేర్లను గుర్తించాం. అందులో 5 లక్షల 64 వేల 819 పేర్లను అనర్హులుగా తేలిందని ఏపీ సీఈవో ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లూ ఆయా అనర్హులను ఓటర్ల జాబితా నుంచి తొలగించారు. కొన్ని నియోజకవర్గాల్లో భారీ సంఖ్యలో ఓటర్లుగా ఆన్ లైన్ దరఖాస్తులు చేస్తున్నారన్న ఫిర్యాదులూ వచ్చాయి. కాకినాడ నగరంలో ఫాం 7ల ద్వారా గంపగుత్తగా ఓటర్లను చేరుస్తున్న 13 మంది ఎఫ్ఐఆర్ ను నమోదు చేశాం. ఈ వ్యవహారంలో పోలీసు స్టేషన్లలో అభియోగపత్రాలు కూడా దాఖలు అయ్యాయని లేఖలో పేర్కొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో దురుద్దేశపూర్వకంగా ఫాం 7లు దాఖలు చేసిన 6గురు వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యాయి. చంద్రగిరి నియోజకవర్గంలో ఐపీసీ, ఐటీ చట్టాల కింద కేసులు నమోదు చేశామని తెలిపారు. పర్చూరులో 10 ఎఫ్ఆర్ లు నమోదు చేశాం. జీరో డోర్ నెంబర్లు, ఒకే ఇంటిలో 10 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న కేసుల్లో 97 శాతం మేర తనిఖీలు పూర్తి చేసి ఓటర్ల జాబితా సవరించాం అన్నారు. ఒకే కుటుంబంలోని ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాలకు మారిపోయిన ఘటనలూ విశాఖ, ఎన్టీఆర్ జిల్లాల్లో నమోదు అయ్యాయి. విశాఖలో 26 వేల మంది ఓటర్లు, ఎన్టీఆర్ జిల్లాలో 2,27,906 ఓటర్లకు సంబంధించి ఓటర్లు ఇతర పోలింగ్ కేంద్రాలకు మారింది. గందరగోళం లేకుండా ఈ జాబితాలను సవరించేందుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. ఒకే చోట 3 ఏళ్లు సర్వీసు పూర్తయిన ప్రభుత్వ ఉద్యోగులు, క్రిమినల్ కేసులు నమోదైన వారు, ఈసీ క్రమశిక్షణా చర్యలకు ఆదేశించిన అధికారుల ఎన్నికల విధుల్లో ఉండరు. ఓటర్ల జాబితా రూపకల్పనలో తప్పిదాలకు సంబంధించి ఇప్పటికే చర్యలు తీసుకున్నాం.

## మరోమారు అక్కసు వెళ్లగక్కిన కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)



ఇవ్వలేమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తప్పించుకునే ప్రయత్నం చేశారని ఆరోపి ం చారు. అప్పులు, శ్వేత పత్రాల పేరుతో తప్పించుకునే డ్రామా లు చేస్తుందని విమ ర్శలు చేశారు. దళితబంధు, బీసీ బంధు, గృహల క్ష్మితో పాటు సంక్షేమ కార్య(కమా న్ని రద్దు చేస్తే లబ్దిదా రులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ పోరా టం చేస్తుందని కెటిఆర్ హెచ్చరిం చారు. నిజామాబాద్ పార్లమెం ట్ సెగ్మెంట్లపై బీఆర్ఎస్ ముఖ్య నేతల సమీక్షలో ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్ లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన మీటింగ్ జరిగింది. పార్టీ సీనియర్ నేతలు, నిజామాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలోని ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు,
మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులు అటెండయ్యారు. అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ ని పరిశీలిస్తే... పార్టీ ఓట్లవారీగా నిజామాబాద్ పార్లమెంట్ మొదటి స్థానంలో ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ కన్నా బీఆర్ఎస్ ఫస్ట్ ప్లేస్ లో ఉందన్నారు. ఎంపీ ఎన్నికల్లో త్రిముఖ పోరు ఉండే అవకాశం ఉందన్నారు. అసెంబ్లీ ఫలితాలతో సంబంధం లేకుండా తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం... గట్టిగా కొట్లాడాలన్నారు కేటీఆర్. ఎంపీ ఎన్నికల్లో విజయం సాధించాలన్నారు. బీఆర్ఎస్ కు ఎన్నికల్లో గెలుపు, ఓటములు కొత్త కాదన్నారు.

## కాంగ్రెస్‌లో అనూహ్య మార్పులు

రాజమండ్రి,జనవరి8 ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు అనూహ్యంగా మారుతున్నాయి. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరాక ఏపిలో కాంగ్రెస్ నేతలు చురుకుగా వ్యవహరిస్తున్నారు. సీనియర్ నేతలు మంతనాలు జరుపుతూ చురుకుగా మారారు. ఆమె ఏపీ కాంగ్రెస్ బాధ్యతలు తీసుకుంటున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ అనూహ్యంగా తెరపైకి వచ్చారు. తను ప్రత్యక్షరాజకీయాల్లోకి రానంటూనే రాజమండ్రిలో ప్రత్యక్ష మయ్యారు. ఆయన మాజీ ఎంపీ హర్ష కుమార్‌తో పాటు ఉండవల్లి అరుణ్ కుమార్‌తో సమావేశం అయ్యారు. ఈ సమావేశం రాజకీయంగా కలకలం రేపుతోంది. లగడపాటి రాజగోపాల్ రాష్ట్ర విభజన జరిగితే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటించారు. ఆ మాట మేరకు ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. ఎక్కువగా ఢిల్లీలోనే ఉంటున్నారు. వ్యాపార వ్యవహారాలు చూసుకుంటున్నారు. అయితే ఏపీకి వచ్చినప్పుడు మాత్రం రాజకీయ స్నేహితుల్ని కలుస్తూ ఉంటారు. ఆ సమయంలో ఆయన రాజకీయంపై చర్చ జరుగుతూ ఉంటుంది. షర్మిలను ఏపీ కాంగ్రెస్ చీఫ్ గా చేసే ప్రయత్నాల్లో ఉన్నారని తెలిసిన తర్వాత లగడపాటి రాజగోపాల్ రాజమండ్రికి రావడం ఇద్దరు సీనియర్ మాజీ ఎంపీలతో సమావేశం కావడం సహజంగానే ఆసక్తి రేపుతోంది. హర్షకుమార్ కాంగ్రెస్ లోనే ఉన్నారు.

## జగన్ పాలనలో అందరికీ కష్టాలే

అనంతపురం,జనవరి8 సీఎం జగన్ పాలనలో అన్ని వర్గాలవారు ఇబ్బంది పడినప్పటికీ ఎక్కువగా నష్టపోయింది రైతులేనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఈ నాలుగేళ్ల 9 నెలల పాటు వైసీపీ ప్రభుత్వం రైతు సమస్యలపై పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. కనీసం ఏ ప్రాంతంలో కూడా మంచి పంటలు తీసుకున్న పరిస్థితి కనిపించలేదన్నారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో పరిటాల సునీత మీడియాతో మాట్లాడుతూ.. రాజధాని ఏది అంటే రాష్ట్ర ప్రజలు చెప్పుకోలేని పరిస్థితికి తీసుకొరని, రాజధాని అమరావతిని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె స్పష్టం చేశారు.

## ఎంపీపీ జన్మ దిన వేడుకకు హాజరైన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి జనవరి 08:ఈ రోజు బషీరాబాద్ మండలం ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ పుట్టిన రోజు వేడుకకు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని కార్యకర్తలు ,అభిమానులు, ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఇలాంటి పుట్టిన రోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని కోరుకున్నారు. ఎంపీపీ కరుణ మాట్లాడుతూ కార్యకర్తలకు, ఎప్పుడు అందుబాటులో ఉంటానాన్ని సహాయ సహకారాలతో ముందుకు కలిసి పోదామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు, అభిమానులకు,అందరికీ ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో బి రవి, బి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలు దృష్ప్రచారాలు మానుకోవాలి.

**ప్రజాపాలనలో ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలుచేసి తీరుతాం.**
**రాష్ట్ర రవాణా, బీ సీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్**



(జనవాహిని హుస్నాబాద్ ప్రతినిధి టీ. రాజేందర్ )ప్రజాపాలన పై సీఎం రేవంత్ రెడ్డి గారు మంత్రులతో నిర్వహించిన సమావేశం పై సమాచార ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి తో కలిసి రవాణా %డ% బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు సచివాలయంలో నుండి మీడియా తో మాట్లాడారు.. తమ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలకు కట్టుబడి ఉందని ప్రభుత్వం ఏర్పడిన నెల రోజులకే ప్రభుత్వం పై విమర్శలు చేయడం సరికాదని విమర్శించారు.... తాము 32 మెడికల్ కాలేజీలకు బదులు 32 వాట్సప్ యూనివర్సిటీ లు పెడితే అధికారంలోకి వచ్చేవారిమని మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యల పై మంత్రి పొన్నం ప్రభాకర్ హెద్దేవా చేశారు.. మేము శ్వేత పత్రాలు విడుదల చేస్తే..మీరు స్వేద పత్రాలు విడుదల చేసారని దాంతో పాటు మీ సౌదాల లెక్కలు చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.. అధికారంలో ఉన్న 10 ఏళ్లలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడమే కాకుండా పూర్తిగా దివాళా తీయించరాని విమర్శలు గుప్పించారు.. నైతిక విలువలు తిలోదాకాలు చేస్తూ అబద్దాల ద్వారా ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి పొన్నం విమర్శించారు... గ్రామీణ ప్రాంతాల నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు ప్రజా పాలన లో అభయహస్తం దరఖాస్తుల ప్రక్రియలో పాల్గొన్నారని.. దరఖాస్తుల డేటా ఎంట్రీ కి 30 వేల మంది ఆపరేటర్లు పని చేస్తున్నారని తెలిపారు..ఈ నెలాఖరులోపు వచ్చిన కోటి 5 లక్షల దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు... గత ప్రభుత్వం ఇచ్చిన హామీలైన డబుల్ బెడ్రూం, దళితులకు 3 ఎకరాలతొ ఇచ్చిన ఏ ఒక్క హామీ అయిన నెరవేర్చరా అని మంత్రి పొన్నం ప్రశ్నించారు..

## సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి గారిచే సావిత్రిబాయి పూలే అవార్డ్ గ్రహీత ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య గారికి సన్మానం



పెద్దపల్లి:రామగిరిబీ( జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)
లి1.మహిళలను ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారులి
లి2. మహిళల పట్ల చిన్నచూపు తొలగిపోవాలిలి
లి3. మహిళలను గౌరవిస్తూ వారి ప్రతిభను వెలికి తీయడానికి మా ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందిలిఈరోజు భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంఘ సేవకురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో 03-01-2024 నాడు హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించిన 193వ రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాలలో భాగంగా వివిధ సేవారంగంలో సేవలందించిన మహిళలను సన్మానించడం జరిగింది . దానిలో భాగంగా పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం , కల్వచర్ల గ్రామానికి చెందిన లిప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య గారిని తెలంగాణ పంచాయతీ రాజ్ మంత్రి వర్యులు సీతక్క గారి చేతుల మీదుగా సన్మానం అందుకోవడం జరిగింది.లి 2700 దరఖాస్తు లలో 60 మందిని సెలెక్ట్ చేస్తే అందులో లికల్వచర్ల గ్రామానికి చెందిన ఆడబిడ్డ డాక్టర్ శరణ్య గారికి రావడం చాలా సంతోషకరం అని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి కల్వచర్ల గ్రామానికి మంచి పేరు తేవాలని కోరుకుంటూలి మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని ,ప్రతిభ ఉన్న వారికి మా సపోర్ట్ ఎల్లపుడూ ఉంటుందని లిగౌరవ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డిలి గారు తెలిపారు. అనంతరం సలువతో సన్మానించి, జ్ఞాపికను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనవేని కుమార్,అసం తిరుపతి,మేకల మారుతి,మదశి కనుకయ్య,చింతిరెడ్డి సదారెడ్డి , రంగు రాజబాబు,పిడుగు సతీష్,తీగల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు ..

## నెరవాడ శ్రీకృష్ణ పీఠం శ్రీ పాండురంగానంద భారతి స్వామీజీ వారికి అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థట్రస్ట్ ద్వారా అందిన ఆహ్వాన పత్రిక.



నంద్యాల ప్రతినిధి. జనవరి 8. జనవాహిణి న్యూస్.సోమవారం రోజున శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ సభ్యులు కమ్మయ్య గారు, రాంప్రసాద్ గారు నెరవాడ శ్రీకృష్ణ పీఠం శ్రీ శ్రీ శ్రీ పాండురం గానంద భారతి స్వామీజీ గారికి అయోధ్య నుండి వచ్చిన ఆహ్వాన పత్రమును ఇవ్వటం జరిగింది. ఆహ్వానమును చూసి భావోద్వేగమునకు చెంది ఇది రాములవారి కరుణాకటాక్షముల వల్లే మాకు ఈ ఆహ్వానం అందినదని ఆనందాన్ని వ్యక్తం చేశారు. తదనంతరం బేతంచెర్ల మండలం బుక్కాపురం గ్రామం కైలాస ఆశ్రమం శంకరానంద గిరి స్వామి వారికి కూడా ఆహ్వానాన్ని అందజేయడం చేయడం జరిగింది. శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్టు సభ్యులు చంద్రమౌళీశ్వర్ రెడ్డి గారు, హుస్సేన్ రెడ్డి గారు అజయ్ గారు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్కల గద్దేల నిర్మాణం



పెద్దపల్లి:రామగిరిబీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)
రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలో కృష్ణానగర్ లో ( జోన్-1) రౌతు. శివ పటేల్ ఇంటి ఆవరణలో సోమవారం సమ్మక్క - సారక్క ల గద్దల నిర్మాణాలకు పూజలు నిర్వహించారు. త్వరలో సమ్మక్క - సారక్కల ఉత్సవాలు ప్రారంభమవుతున్న దృష్ట్యా, పూజారి అయిన శివ పటేల్ సొంత ఖర్చుతో వీటిని నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య, సర్పంచులు గంట పద్మ - వెంకటరమణారెడ్డి (కల్వచర్ల), పల్లె ప్రతిమ పీవీరావు (రత్నాపూర్), ఉప సర్పంచ్ వేముల కనకయ్య, వార్డ్ సభ్యులు తన్నీరు ప్రదీప్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న

**- ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.**



నంద్యాల ప్రతినిధి. జనవరి 8. జనవాహిణి న్యూస్.
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ బొగ్గులైన్లో 206వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రతి నెలా ఒకటో తారీఖునే ఠంచనుగా ఉదయమే పెన్షన్ ఇచ్చి, మనవడిలా సీఎం వైఎస్ జగన్ ఆదుకుంటున్నారని వృద్ధులు కృతజ్ఞతలు తెలిపారు. సొంత అన్నలా, తమ్ముడిలా సీఎం వైఎస్ జగన్ అమ్మ ఒడి కింద రూ.15 వేలు ఇస్తుండటం వల్ల పిల్లలను బాగా చదివించుకోగలుగుతున్నామని అక్కచెల్లెమ్మలు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపగలిగామని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల కష్టాలను గుర్తించడం వల్ల ఈ కార్యక్రమం ద్వారా ప్రజల ఆధారభిమానాలు పొందుతున్నామని, నంద్యాల నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ అభివృద్ధి జరిగిందని తెలుగుదేశం నాయకులు అభివృద్ధి జరగలేదంటూ ఎల్లో మీడియాలో చూపించగలరు కానీ సంక్షేమ అభివృద్ధి ఎంత గొప్పగా జరిగిందో ప్రజలందరికీ తెలుసుఅన్నారు. మీరు ప్రజలకు 14 సంవత్సరాలలో ఏనాడైనా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చారని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చి పేదల కుటుంబాలలో సంతోషాన్ని నింపారన్నారు. తెలుగుదేశం నాయకులు ఎన్ని కుయుక్తులు చేసిన ప్రజలకు మంచి చేసిన వారిని గెలిపిస్తారని ఎక్కడికి వెళ్లినా ప్రజల ఆశీస్సులు వైయస్సార్ ప్రభుత్వానికి నిండుగా ఉన్నాయని వచ్చే ఎన్నికలలో కూడా రాష్ట్రంలో వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మభూన్నిసా, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాసులు, సచివాలయాల కన్వీనర్ డాల్మిల్ అమీర్, మాజీ కౌన్సిలర్ అనిల్ అమృతరాజు వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్,మభాషా, ఆంజనేయులు, వార్డు వైసీపీ నాయకులు సచివాలయ సిబ్బంది వార్డు వాలంటరీలు పాల్గొన్నారు.

## నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి దేవస్థానంకు ఒక లక్ష 25వేల విలువగల టికెట్ కౌంటర్ డొనేషన్

నందవరం. జనవరి 8. జనవాహిణి న్యూస్.బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవస్థానం నందవరం దేవస్థానంకు ఒక లక్ష 25వేల విలువగల టికెట్ కౌంటర్ డొనేషన్ చేయడమైనది. పట్టణ వస్త్ర వ్యాపారవేత్త మారుతి షాపింగ్ మాల్ యజమాని గుండా రవికుమార్ అండ్ బ్రదర్స్ అందించారు. ఈ ప్రారంభోత్సవమునకు నంద్యాల జిల్లా తొలి ఆర్యవైశ్య మహిళా మండలి ప్రెసిడెంట్ గుండా నాగసుప్రజ గారు, వాసవి క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ రామ వెంకటసుబ్రహ్మణ్యం, బనగానపల్లె ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ వేణుగోపాల్, ఆర్యవైశ్య యువజన సంఘం ప్రెసిడెంట్ గుండా మురళీధర్, గుండా శ్రీనివాసులు, జక్కా నాగరాజు, గాదంశెట్టి మోహన్ మరియు కార్యనిర్వహణాధికారి గారు పాల్గొన్నారు.

# తాళం వేసి పండక్కి ఊరికి వెళ్తున్నారా

# ఇల్లు జర భద్రం !!

పెద్దపల్లి:రామగిరిబీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)

స్వగ్రామాన్ని వదిలి, జీవనోపాధి కోసం పట్టణాల్లో వుండే వారు, సంక్రాంతి పండగను కుటుంబ సభ్యులు బంధువుల సమక్షంలో పండగ జరుపుకోవడానికి, ఇంటికి తాళం వేసి తమ స్వగ్రామాలకు వెలతుంటారు. పండగ జరుపుకుని తిరిగి ఆనందంగా ఇంటికి వచ్చే సరికి ఇంటి తాళం పగుల గొట్టి, ఇంట్లో దొంగలు పడి , ఇంట్లో దాచుకున్న సొమ్ములు, బంగారు నగలు దోచుకుని పోవడం...ఆనందం ఆవిరై పోయి ఇంటి యజమానులు తీవ్ర ఆందళనకు గురి కావడం జరుగుతుంటుంది.కావున పండక్కి తమ ఊర్లకు వెళ్ళే ప్రతి ఒక్కరు ఈ క్రింది జాగ్రత్తలు పాటించ వలసినదిగా పోలీస్ శాఖ తరఫున సూచిస్తున్నాము సంక్రాంతి పండుగకి ఊరికి వెళ్లాలనుకునేవారు సాధ్యమైనంతవరకు ఇల్లు ఖాళీ చేసి వెళ్ళకుండా, ఇంటి వద్ద ఎవరో ఒకరు ఉండేలా చూసుకోవాలి ! ఒకవేళ ఇంటివద్ద ఎవరిని ఉంచే పరిస్థితి లేకపోతే, పక్క ఇంటివారినైనా తమ ఇంటి వైపు ఒక కన్ను వేసి ఉంచమని చెప్పండి !

ఊరికి వెళ్లేముందు ఇంటిలో ఎక్కువ మొత్తంలో నగదు / రూపాయలు, బంగారు ఆభరణములు ఉంచకుండా జాగ్రత్త వహించాలి !వీలైతే బ్యాంకు లాకర్ లో నగదును మరియు బంగారు ఆభరణములను దాచుకుని వెళ్ళవలెను ! బ్యాంక్ లాకర్ లేని వారు నమ్మకం ఉన్న బంధువులు లేదా స్నేహితుల వద్ద ఉంచి వెళ్ళవలెను !పండుగల వేళ బస్ స్టేషన్లు కిక్కిరిసి ఉండటం సహజం. ఆ సమయంలో బస్సు ఎక్కే క్రమంలో దొంగలు మీ పక్కన తోసుకుంటూ వెళ్లి మీ పాకెట్ లో ఉన్న డబ్బులు, మొబైల్ ఫోన్లు కొట్టివేయడం మరియు మహిళల మెడలో నుండి బంగారు గొలుసులు తెంపుకొని పారిపోవడం చేస్తుంటారు. కావున బస్సు ఎక్కే సమయంలో మిమ్మల్ని తోసుకుంటూ వెళ్లే వారి పై దృష్టి పెట్టవలెను !కొంతమంది తమ విలువైన బంగారు ఆభరణాలు మరియు నగదు ఉన్న బ్యాగ్, పర్సును, సంచీని లేదా సూట్ కేస్ లను బస్సు సీట్ లో ఉంచి, నీళ్ల బాటిల్ కొనుక్కోవడానికి, వాష్ రూమ్ కి వెళ్లడానికి లేదా టీ తాగి రావడానికి బస్సు సీట్ లో బ్యాగును వదిలి వెళు ్తంటారు. బస్సు సీటు బ్యాంకు లాకర్ కాదనే విషయం గుర్తుంచుకోవాలి. అలా బ్యాగ్ వదిలి వెళ్ళిన వారు తిరిగి వచ్చేసరికి బస్సు సీటు లో తాము పెట్టిన తమ విలువైన ఆభరణాలు గల నగదు ఉన్న బ్యాగు మాయమైపోయే అవకాశం ఉంది. సీటుపై ఆశ మొదటికే మోసం తెచ్చే అవకాశము ఉంటుంది. కావున అప్రమత్తంగా ఉండవలెను. ప్రతి పండుగకు పోలీస్ లు పలు సూచనలు ఇచ్చినప్పటికీనీ, కొంతమంది నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యం వహించి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోక పోవడం వల్ల పలుమార్లు దొంగతనాలు జరిగిన డా ఇంట్లో బంగారం వదిలి పేట్టి ఊరికి వెళ్లిన చైతన్యపురి లో నివసించే ఒక విద్యుత్ శాఖలో పని చేసే ఉద్యోగిసందర్భాలు ఎన్నో ఉన్నవి.గత దసరా పండగ సందర్భగా పోలీసుల సూచనలు పాటించకుం ఇంటిలో (20) తులాల బంగారం దొంగతనం జరిగింది.

కావున పోలీసుల సూచనలను పాటించండి - మీ ఇల్లు భద్రంగా ఉంచుకోండి !!

మీ......,
రవి ప్రసాద్ కటికే,
ఎస్ఐ రామగిరి

# డాక్టర్ మధుసూదనరావుకు జాతీయస్థాయి లైఫ్ టైం అచీవ్ మెంట్ పురస్కారం ప్రదానం




నంద్యాల ప్రతినిధి. జనవరి 8. జనవాహిణి న్యూస్.భారత దేశ చెవి,ముక్కు,గొంతు వైద్యుల సంఘం, నంద్యాలకు చెందిన ప్రముఖ చెవి ముక్కు గొంతు వైద్యులు డాక్టర్ చిత్తులూరి మధుసూదనరావు కు జాతీయస్థాయి జీవన సాఫల్య పురస్కారం (లైఫ్ టైం అచీవ్ మెంట్ పురస్కారం) బెంగళూరులో దేశం నలుమూలల నుండి వచ్చిన మూడు వేల చెవి ముక్కు గొంతు వైద్యుల సమక్షంలో,గత నాలుగు రోజులుగా జరుగుతున్న 75వ జాతీయ చెవి ముక్కు గొంతు వైద్యుల సదస్సులో బంగారు పతకం, అవార్డు సైటేషన్ (పురస్కార ప్రశంసాపత్రం) ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.భారత దేశ చెవి ముక్కు గొంతు వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ శంకర్ మెడికేరి,కార్యదర్శి డాక్టర్ కౌశల్ షేథ్,బెంగళూరు జయదేవ హార్ట్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ మంజునాథ్,సదస్సు నిర్వాహక చైర్మన్ డాక్టర్ విజయేంద్ర,నిర్వాహక కార్యదర్శి డాక్టర్.సునీల్ నారాయణ దత్ ఈ పురస్కారాన్ని డాక్టర్ మధుసూదనరావు కు అందించి మాట్లాడుతూ డాక్టర్.మధుసూదనరావు చేసిన వైద్య సేవలతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి తమ సంఘం యొక్క జాతీయస్థాయి అత్యున్నత పురస్కారాన్ని అందజేస్తున్నామన్నారు. డాక్టర్ మధుసూదన రావు గత మూడు దశాబ్దాలకు పైగా ప్రతి ఏటా పేదలకు ఉచిత శస్త్ర చికిత్సల నిర్వహణతో పాటు,పేద విద్యార్థులకు వడ్డీ రహిత రుణాల పంపిణీ,హిందూ స్మశాన వాటికల అభివృద్ధి,కళా క్రీడల అభివృద్ధి కోసం చేసిన కృషికి ఈ పురస్కారం అందిస్తున్నామని పురస్కార ప్రశంసా పత్రంలో పేర్కొన్నారుఈ జాతీయ అత్యున్నత పురస్కారం తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తి అందుకోవడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదనరావుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుల ఫోరం చైర్మన్ డాక్టర్ జి.రవికృష్ణ, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జయచంద్ర నాయుడు,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫణి ధర్,రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి,శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి.దస్తగిరి రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్.మధుసూదన్ రెడ్డి,డాక్టర్.అనిల్ కుమార్, డాక్టర్.చంద్రశేఖర్,ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వసుధ, డాక్టర్ పనిల్,సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు కళారాధన, లయన్స్ క్లబ్,రోటరీ క్లబ్ ప్రతినిధులు,పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

బెంగళూరులో జరిగిన చెవి ముక్కు గొంతు వైద్యుల 75 వ జాతీయ సదస్సులో జాతీయస్థాయి లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు అందుకుంటున్న నంద్యాలకు చెందిన డాక్టర్ మధుసూదనరావు.

# స్వర్గీయ భూమా నాగిరెడ్డి గారి జయంతి సందర్భంగా పొన్నాపురం కాలనీలో భూమా అభిమానులు, టీడీపీ నాయకులు కార్యకర్తల మధ్య ఘనంగా జయంతి వేడుకలు.



నంద్యాల ప్రతినిధి. జనవరి 8. జనవాహిణి న్యూస్. ఈరోజు రాయలసీమ ముద్దు బిడ్డ స్వర్గీయ భూమా నాగిరెడ్డి గారి జయంతి సందర్భంగా పొన్నాపురం కాలనీలో భూమా అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తల మధ్య జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. భూమా నాగిరెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన నంద్యాల టీడీపీ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి గారు. భూమా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం 19వార్డ్ ఇంచార్జి భూమా అభిమాని కమాల్ బాషా పొన్నపురం కాలనీ నందు నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టీడీపీ పట్టణ అధ్యక్షుడు మనియార్ ఖలీల్ అహ్మద్,మండల కన్వీనర్లు గురునాథరెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,టీడీపీ ఎన్.యంసి ఫ్లోర్ లీడర్ మాబు వలి,కౌన్సిలర్ నాగార్జున,టీడీపీ లీగల్ సెల్ కార్యదర్శి జేవి.మనోహర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు రాంపల్లె రామిరెడ్డి,నాగ మద్దిలేటి, మధుమోహన్,సత్తార్,రామకృష్ణ చౌదరి,చిలకల సుబ్బారాయుడు,మంజుల సుబ్బారాయుడు, చలపతి,మంజుల వెంకటస్వామి,దేవదాసు,విశ్వేశ్వరరెడ్డి,జయప్రకాశ్,పీవీ నగర్ మధు,రవికుమార్,సంపంగి రామకృష్ణ,దేవనగర్ వెంకటేశ్వర్లు,గుర్రం లక్ష్మి, నసీరా బేగం,భారతి,నాగారత్నమ్మ, రాజశేఖర్,జియా,గౌస్,పీవీ కృష్ణ,దూదేకుల దస్తగిరి,అలీ, మద్దిలేటి,మహమ్మద్ హుస్సేన్,బుజ్జి (శ్రీనివాసులు),సంఘ మల్లి, నబీ రసూల్,సునీల్,ఆరంగుల బాలు మరియు గ్రామా నాయకులు తిమ్మారెడ్డి, పెద్దకొట్టాల కొండారెడ్డి,చాంద్ భాష,పురుషోత్తం రెడ్డి,గుండి చెన్నయ్య,సోమా మద్దిలేటిరెడ్డి,ఆదినారాయణ,వెంకట నాయుడు,లక్ష్మయ్య,కోటి లింగారెడ్డి,విశ్వనాధరెడ్డి,లక్ష్మీరెడ్డి,ఉడుమల్పురం శ్రీనివాసరెడ్డి,పొన్నపురం కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రబాబు దూరదృష్టితో అభివృద్ధి

జగన్ పాలనలో దోపిడీకి తెర
ఆర్థిక వ్యవస్థ దివాళాతో అప్రతిష్ఠ
మండిపడ్డ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్


అనంతపురం,జనవరి8 చంద్రబాబునాయుడు ఎంతో ముందు చూపుతో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తే..జగన్ ధనయజ్ఞం చేస్తున్నారని టిడిపి సీనియర్ నేత ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. మద్యనిషేధం కాస్తా కాసులవేట పథకంగా మారిందన్నారు. ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిందన్నారు. ఇకపోతే గత ఐదేళ్లలో అభివృద్ధి ఆగిందని అన్నారు. ఒక్క రోడ్డు కూడా వేయలేని దుస్థితిని చూశామని అన్నారు. చంద్రబాబు హయాంలో రాయలసీమకు నీటి తరలింపు కోసం ముచ్చుమర్రి చేపట్టి నీటి తరలింపును సాకారం చేశారని అన్నారు. హంద్రీ-నీవా ద్వారా కుప్పంకు నీళ్లు ఇవ్వాలని లక్ష్యంతో పుంగనూరు నుంచి కుప్పం వరకు రూ.800 కోట్లు ఖర్చుచేసి కాలువలు, కల్వర్టులు, బ్రిడ్జిలు కట్టించారని తెలిపారు. పులివెందులకు గండికోట నుంచి నీళ్లు ఇచ్చినట్లు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మట్టి పనులు చేపట్టి జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేశారన్నారు. రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు ప్రాజెక్టులు చేపట్టిన ఘనత చంద్రబాబుదే అని అన్నారు.గోదావరిలో 1000 టీఎంసీల నీళ్లు వృథాగా సముద్రంలో కలుస్తున్నాయని, వాటిని వాడుకుని రాయలసీమకు నీళ్లు తేవాలని పట్టిసీమ కడితే దానిపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు. పట్టిసీమ ద్వారా 16 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చి పంటలు కాపాడిన ఘనత నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుదేనన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేసే అవస్థలు లేకుండా ఆనాడు చర్యలు తీసుకున్న ఘనత చంద్రబాబుదని అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి లబ్ధిదారునికి రేషన్‌కార్డులు, పింఛన్లు అందించిన ఘనత తెదేపాకే దక్కిందన్నారు. ప్రతి పేదకుటుంబం సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలనే లక్ష్యంతో ఆనాడు చంద్రబాబునాయుడు సంక్రాంతి కానుకలను అందిస్తే ఇప్పుడు రేషన్ కూడా రాని దుస్థితి కల్పించాన్నారన్నారు. మహిళలకు ఎపిలో రక్షణ లేకుండా పోయిందని కేశవ్ అన్నారు. చంద్రబాబునాయుడును విమర్శించే స్థాయి వైకాపా నేతలకు లేదని పేర్కొన్నారు.

# భారత హైకమిషనర్‌కు మాల్దీవులు సమన్లు



మాలె: ప్రధాని నరేంద్ర మోదీపై మాల్దీవుల మంత్రుల అనుచిత వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది. మాల్దీవుల హైకమిషనర్‌కు భారత్ సమన్లు జారీ చేసిన కొన్ని గంటలకే కీలక పరిణామం చోటుచేసుకుంది. మాల్దీవుల ప్రభుత్వం కూడా అక్కడ ఉన్న భారత హైకమిషనర్‌కు సమన్లు జారీ చేసింది. భేటీ కావాల్సిందిగా మాలేలోని భారత హైకమిషనర్ మును మహావార్‌కు ఉత్తర్వులు జారీ చేశారు. మాల్దీవుల హైకమిషనర్ ఇబ్రహీం షహీబ్‌కు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ నేడు నేడు సమన్లు జారీ చేసింది. ఢిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సౌత్ బ్లాక్‌కు ఆయన వచ్చివెళ్లినట్లు సమాచారం. వివాదంపై రెండు దేశాలు సుదీర్ఘ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రులపై మాల్దీవుల ప్రభుత్వం వేటు వేసిన మరుసటి రోజే ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి.ప్రధాని మోదీ ఇటీవల లక్షద్వీప్‌లో పర్యటించిన విషయం తెలిసిందే లక్షద్వీప్‌ను పర్యాటక ధామంగా మార్చాలంటూ ఆ సందర్భంగా ఆయన వీడియో, ఫొటోలు షేర్ చేశారు. అవి ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారాయి. పలువురు నెటిజన్లు లక్షద్వీప్‌ను మాల్దీవులతో పోల్చారు కూడా! దీనిపై మాల్దీవుల మంత్రి షియునా వ్యంగ్యంగా స్పందించారు. మోదీని జోకర్‌గా, తోలుబొమ్మగా పేర్కొంటూ ట్వీట్లు చేశారు. మంత్రులు మజీద్, మల్షా కూడా ఇవే రకమైన వ్యాఖ్యలు చేశారు. ఇది ఇరుదేశాల మధ్య వివాదాస్పద వాతావరణం ఏర్పడటానికి కారణమైంది.

# శ్రీ శాంతినికేతన్ సీబీఎస్ఈ విద్యా సంస్థలకు చెందిన సింథటిక్ టర్ఫ్ గ్రౌండ్ గేమ్స్ గెలాక్సీ ప్రారంభోత్సవ కార్యక్రమం.



నంద్యాల ప్రతినిధి. జనవరి 8. జనవాహిణి న్యూస్. శ్రీ శాంతినికేతన్ సీబీఎస్ఈ విద్యా సంస్థలకు చెందిన సింథటిక్ టర్ఫ్ గ్రౌండ్ గేమ్స్ గెలాక్సీ ప్రారంభోత్సవ కార్యక్రమం క్రాంతి నగర్, నంద్యాల యందు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా పోలీసు సూపరిండెంట్ కే.రఘువీర్‌రెడ్డి గారు,అలాగే జిల్లా అదనపు పోలీసు సూపరిండెంట్ జి.వెంకటరాముడు గారు మరియు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి గారు జాతీయ జెండాను ఎగుర వేయగా అదనపు ఎస్పీ వెంకటరాముడు గారు స్పోర్ట్స్ జెండాను, శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ గారు పాఠశాల జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన కావించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇంత చక్కటి క్రీడా ప్రాంగణాన్ని విద్యార్థుల కోసం ఏర్పాటు చేసినందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందిస్తున్నానన్నారు. విద్యార్థులంతా ఈ మైదానాన్ని చక్కగా వినియోగించుకొని విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ జి.వెంకటరాముడు గారు మాట్లాడుతూ చాలా పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతుండగా శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల యాజమాన్యం ఇంత చక్కటి ప్రాంగణాన్ని విద్యార్థుల కోసం ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థి ఒక క్రీడాకారుడు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ గారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు ఫిజికల్ ఫిట్నెస్ ఇవ్వాలని ప్రధాన ఉద్దేశంతోనే ఈ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రాంగణంలో విభిన్న క్రీడలు ఒకే సమయంలో ఆడవచ్చు అన్నారు. పాఠశాల సమయంలోనే కాకుండా రాత్రిలలోనైనా,ఎటువంటి వాతావరణ పరిస్థితులలోనైనా విద్యార్థులు అన్ని క్రీడలు ఈ గ్రౌండ్ నందు ఆడుకోవచ్చు అన్నారు. విద్యార్థులందరినీ మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే సదాశయం తోనే ఈ గ్రౌండ్ ఏర్పాటు చేశామన్నారు. చివరలో జిల్లా అదనపు ఎస్పీ జి.వెంకటరాముడు గారు మరియు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ గారు విద్యార్థులతో కలిసి ఆడిన క్రీడలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కృష్ణా గోదావరి బేసిన్‌లో చమురు ఉత్పత్తి షురూ..!

## సంతోషం వ్యక్తం చేసిన ప్రధాని..!



కృష్ణా గోదావరి బేసిన్‌లో ముడి చమురు ఉత్పత్తిని ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేష ప్రారంభించింది. ఈ విషయాన్ని పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ వెల్లడించారు.బంగాళాఖాతంలో కృష్ణా నది పరీవాహక ప్రాంతంలో కేజీ డీ డబ్ల్యూఎస్ 98/2 బ్లాక్‌లో తొలిసారిగా ఆదివారం చమురు ఉత్పత్తి జరిగినట్లు కేంద్రమంత్రి ప్రకటించారు. బ్లాక్ నుంచి ప్రతిరోజూ 45వేల బ్యారెల్స్‌కు క్రూడాయిల్‌ను ఉత్పత్తి అవుతుందని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ స్థాయిలో ఉత్పత్తికి చేరుకునేందుకు కొంత సమయంపడుతుందన్నారు. ఈ ప్రాజెక్టులో ప్రస్తుతం దేశం మొత్తం చమురు ఉత్పత్తిలో 7శాతం, న్యాచురల్ గ్యాస్‌ను ఉత్పత్తి చేసే అవకాశం ఉన్నది. ఓఎన్‌జీసీకి అనుబంధంగా మంగళూరు రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్స్ లిమిటెడ్‌కు ముడి చమురును పంపనున్నారు. అక్కడ ముడి చమురు నాణ్యతను పరిశీలించి గ్రేడింగ్ నిర్ణయిస్తారు.ప్రస్తుతం చమురువు వెలికి తీస్తున్న కృష్ణా గోదావరి బేసిన్ ప్రాజెక్టు బంగాళాఖాతం డెల్టా భాగం, ఆంధ్రప్రదేశ్ ప్రాదేశిక జలాలకు 35 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఈ ప్రాజెక్టును మూడు క్లస్టర్లుగా విభజించారు. ప్రస్తుతం క్లస్టర్-2లో చమురు ఉత్పత్తిని ప్రారంభించారు. కృష్ణా గోదావరి బేసిన్‌లో ముడి చమురు ఉత్పత్తి చేయడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. భారత్‌కు కీలకమైన ముందడుగు అని.. దేశ స్వావలంభన మిషన్‌కు ప్రోత్సాహాన్ని ఇస్తుందన్న ఆయన.. దేశ ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుందన్నారు.

# అయోధ్యలో వివాదాస్పద కట్టడం కూల్చివేత

అయోధ్య,జనవరి8 :అయోధ్య రామజన్మభూమిలో మరో రెండు వారాల్లో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ జరగనుంది. దేశంలోనే గాక విదేశాల్లో ఉన్న ప్రముఖులకు శ్రీరామ్ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్ ఆహ్వానిస్తోంది. ఒక్కొక్కరికి స్వయంగా ఇన్విటేషన్ కార్డు అందజేస్తోంది. అయోధ్య రామజన్మభూమిలో మరో రెండు వారాల్లో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ జరగనుంది. దేశంలోనే గాక విదేశాల్లో ఉన్న ప్రముఖులకు శ్రీరామ్ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్ ఆహ్వానిస్తోంది. ఒక్కొక్కరికి స్వయంగా ఇన్విటేషన్ కార్డు అందజేస్తోంది. తీర్థ్ క్షేత్ర ట్రస్ట్‌తోపాటు ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ ప్రతినిధులు కూడా ఆహ్వాన పక్రియలో పాల్గొంటున్నారు. రామాలయ నిర్మాణం కోసం వివాదాస్పద కట్టడం కూల్చివేసే క్రమంలో చనిపోయిన 50 మంది కర సేవకుల కుటుంబాలను ఆహ్వానించారు. ఆహ్వానాలు అందుకున్న వారిలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , ఆ పార్టీ అగ్రనేత సోనియా గాంధీకి ఆహ్వాన పత్రిక అందజేశారు. దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లి , బాలీవుడ్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు ముఖేశ్ అంబానీ, గౌతమ్ అదానీలకు ఆహ్వాన పత్రికను స్వయంగా అందజేశారు?. ప్రతీ ఒక్కరికి తమ ప్రతినిధులు పత్రిక ఇస్తున్నారని.. పోస్టల్, కొరియర్ ద్వారా పంపడం లేదని ట్రస్ట్ సభ్యులు స్పష్టంచేశారు. కళా రంగంలో ఉన్న ప్రతీ ఒక్కరికీ ఆహ్వాన పత్రిక అందజేస్తున్నామని పేర్కొన్నారు. దేశంలోనే కాకుండా విదేశాల్లో ఉన్న 50 మంది అతిథుల ను కూడా ఇన్వైట్ చేశామని చెబుతున్నారు. విదేశాల్లో ఉన్న తమ ప్రతినిధులకు కార్డ్స్ పంపించామని.. వారు అక్కడ గెస్టులను కలిసి ఆహ్వానించారని ఒక ప్రకటనలో తెలిపారు. ఇక్బాల్ అన్సారీకి ఇదివరకే పత్రికను అందజేశారు. రామాయణం టీవీ సీరియల్‌లో రాముడు, సీతాదేవిగా నటించిన నటినటులు అరుణ్ గోవిల్, దీపిక చీకిలియాలాకు కూడా ఆహ్వాక పత్రిక అందజేశారు. దేశంలో ఉన్న కొందరు న్యాయమూర్తులు, శాస్త్రవేత్తలు, రచయితలకు ఇన్వైట్ చేశామని పేర్కొన్నారు. హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ముద్రించిన ఆహ్వాన పత్రిక బుక్ లెట్ మాదిరిగా ఉంది. తెరవగానే రామ మందిరం, రాముడి ఫొటో ఉంది. మిగతా ప్రతుల్లో రామాలయ నిర్మాణం కోసం పాటుపడ్డ వారి జీవిత చరిత్ర రాసి ఉంది.

# ప్రశ్నించే గొంతును గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బలపరచండి

## బక్క జడ్సన్ మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వికలాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్,మాజీ ఏఐసీసీ సభ్యులు



తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఖమ్మం,వరంగల్,నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రశ్నించే గొంతుకను బలపరచాలని నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల సమగ్ర విద్య కు చెందిన వారితో గెలిపించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ చైర్మన్ బక్క జడ్సన్ కోరారు.నీళ్లు నిధులు నియామకాల కోసం ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఏమి దక్కకుండా చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు బొంద పెట్టారని ఏ ఆకాంక్ష కోసం రాష్ట్రం ఏర్పడ్డదో ఆ కల నెరవేరుటకు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోరాడే గొంతుకకే మద్దతు తెలపాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలే గెలిపించారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోధైర్యం విజయానికి దోహదపడ్డదని నల్గొండ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బక్క జడ్సన్ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఉన్న వ్యక్తి ఎమ్మెల్యేగా గెలుపొందాక రాజీనామాతో రానున్న ఎన్నికలలో తాను పోటీ చేయనున్నట్టు విద్యావంతులు ప్రశ్నించే గొంతుకను బలపరచాలని తానే పోటీలో ఉంటానని అందరూ మద్దతు తెలుపలని బక్క జడ్సన్ కోరారు.తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమాల పేరుతో పదేళ్లపాటు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం పై ఎన్నో ఉద్యమాలు చేస్తూ ప్రశ్నిస్తూ విద్యార్థుల నిరుద్యోగుల ప్రజా సమస్యల పట్ల నిరంతరం ఎండగడుతూ కోర్టులో,కేంద్ర ప్రభుత్వ సంస్థలలో ఫిర్యాదులు చేసి కేసులు వేసి పోరాడానని దాదాపు 200కు పైగా కేసులు నమోదు చేయించానని గత ప్రభుత్వం నాపై అక్రమ కేసులు బనాయించిన వెరవకుండా ప్రజల మద్దతుతో పోరాడానని తనలాంటి పోరాడే వ్యక్తిని బలపరచాలని ఉన్నత విద్యవంతులు రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో మద్దతు పలకాలని కోరారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే మీ ముందుకు నా వ్యక్తిగత పరిచాలను తెలియపరుస్తూ గత ప్రభుత్వంపై పోరాడిన స్థితిగతులను తెలియపరుస్తూ పర్యటించాలని ఈ రోజు ఇక్కడికి రావడం జరిగిందని అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యల పట్ల ప్రజా ప్రతినిధులు చేయాల్సినటువంటి విధివిధానాలను నిర్లక్ష్యం చేస్తూ అధికారమే లక్ష్యంగా పదవి అలంకారమే ధ్యేయంగా రాజకీయాలకు వస్తున్న వారిని నివారించాలని ప్రజాసేవకే అంకిత భావంతో పనిచేస్తున్న వారిని బలపరచాలని ఉన్నత విద్యావంతులను బక్క జడ్సన్ కోరారు.గురుకుల పాఠశాలల్లో సమస్యలు

కేర్‌టేకర్ (హాస్టల్ వార్డెన్)
హాలిడే డ్యూటీ తర్వాత మాకు వారం సెలవు,శాశ్వత భవనాలు కావాలన్నారు.2016 నుండి అదే 31 రూపాయలు ఒక విద్యార్థి భోజనం ఖర్చు వంటకు ఆరు రూపాయలు రోజుకు చెల్లిస్తున్నారు నేటి వరకు అదే డబ్బులు చెల్లించడం జరుగుతుంది గత ప్రభుత్వం ఇప్పటివరకు విద్యార్థులకు యూనిఫారాలు ఇవ్వలదు ఇంటర్మీడియట్ విద్యార్థులకు వారం రోజుల కింద ఇవ్వడం జరిగింది ఇటువంటి పరిస్థితులల్ల విద్యార్థులు ఏ విధంగా రెండు నెలల్లో ఉండే పరీక్షలకు సిద్ధపడతారు మరియు మెగా డీఎస్సీ ని నిర్వహించడానికి.
2008 డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని కృషి చేస్తాం మరియు ఇప్పటివరకు నేను నమోదు చేసిన కేసులను కొనసాగిస్తూ చర్యలకై కృషి చేస్తాను.సమగ్ర విద్య ఉద్యోగుల భద్రతకు మరియు వాళ్ళ జీతభత్యాల పెంపు కోసం కృషి చేస్తాను మరియు టిఎస్పిఎస్సి అక్రమాలకు పాల్పడ్డ వారికి కఠిన శిక్ష పడేటట్టు కృషి చేస్తానన్నారు.పోటీ పరీక్షలను ఎదుర్కోవడానికి విద్యార్థులకు లైబ్రరీలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తా,మన ఉమ్మడి వరంగల్ జిల్లాలో సెంట్రల్ జైల్ కుదవబెట్టడం,ములుగు ట్రైబల్ టూరిజం లో జరిగిన అక్రమాలను శ్రీనిధి లో జరిగిన అవకతవకలు అక్రమంగా ఉద్యోగులను తొలగింపు పై నా కృషి కొనసాగుతన్నదని,నిరుద్యోగుల కోసం ఆంధ్ర ప్రదేశ్ విభజన చట్టంలో ఉన్న కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ బయ్యారం ఒక్క ఫ్యాక్టరీ ట్రైబల్ యూనివర్సిటీ ల కోసం కృషి చేస్తాను ఈ పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మొహమ్మద్ అంకుష్ నిరుద్యోగ సంఘ నాయకుడు చాగంటి అనిల్ తులా రవి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో వాటర్ ఫ్రీజర్ ప్రారంభించిన జిల్లా ఏఎస్పి



/కేసముద్రం/జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ పాఠశాలలో జోగుల చెన్నయ్య, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మహబూబాబాద్ జిల్లా వారి చేత వాటర్ ఫ్రీజర్ ను సోమవారం ప్రారంభోత్సవం చేయడం జరిగింది.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో దాతలు అంబటి లక్ష్మమ్మ చే కీ. శే ఏ ఎల్ మల్లయ్య జ్ఞాపకర్థం ఏర్పాటు చేయబడిన వాటర్ ఫ్రీజర్ ను జోగుల చెన్నయ్య, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మహబూబాబాద్ జిల్లా వారి చే ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఏ ఎస్ పి జోగుల చెన్నయ్య మాట్లాడుతూ పేద విద్యార్థులకు దృష్టిలో ఉంచుకొని ఇలాంటి దాతలు ముందుకు రావడం పేర్కొనదగ్గ విషయమని తెలియజేస్తూ విద్యార్థులు తమ తమ చదువును కొనసాగించేటువంటి విషయంలో సూక్ష్మ దృష్టితో ప్రతి అంశాన్ని కూడా చదవాలని చదివింది రాయాలని తద్వారా మెదడులో ప్రతి విషయం గుర్తుండిపోతుందని అన్నారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయబడినటువంటి వాటర్ ఫ్రీజర్ ను జాగ్రత్తగా వినియోగించుకోవాలని ఉత్తమ ఫలితాలు సాధించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతి ప్రధానం తానే స్వయంగా చేస్తానని సమావేశంలో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజు దాతలు అంబటి లక్ష్మమ్మ సుధాకర్,సంతోష్ వారి కోడలు కృష్ణవేణి గ్రామ సర్పంచ్ బట్టు శీను ఎస్ఎంసి చైర్మన్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# జాతీయస్థాయి తాంగ్ తా మార్షల్ ఆర్ట్స్ పోటీలకు ఎంపికైన తాళ్లపూసపల్లి విద్యార్థి



కేసముద్రం/
గత డిసెంబర్ 18 వ తేది నుండి 20 వరకు మహబూబా దిబాద్ జిల్లా నెల్లికుదుర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి తాంగ్ త పోటీలలో 17 ఇయర్స్ విభాగంలో తాళ్ళపూసపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన శాల్వ యశ్వంత్ అత్యంత ప్రతిభ కనబరిచిన నేషనల్ స్థాయి కి ఎంపిక అయ్యాడని హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య ఒక ప్రకటనలో తెలిపారు,సందీప్ నుండి న్యూ ఢిల్లీ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన నున్నా డని వ్యాయామ ఉపాధ్యాయుడు ఎండీ.నసీరుద్దీన్ తెలిపారు,ఇతను జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి తాళ్లపూసపల్లి గ్రామానికి మంచి పేరు తేవాలని దీవించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్టాఫ్ నరేష్ కుమార్ శ్రీనివాస్,గోపికృష్ణ , జావిద్,కుమార్ స్వామి, భార్గవి,రమేష్,
షాహీం, పద్మ లు పాల్గొన్నారు. ఇతని ఎంపిక పట్ల గ్రామ సర్పంచ్ రావుల విజిత రవి చందర్ రెడ్డి, తాళ్లపూసపల్లి స్కూల్ అభివృద్ధి ప్రదాత రావుల రవిచందర్ రెడ్డి, మరియు వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి,ఎస్ఎంసి చైర్పర్సన్ దుస్స సుధాకర్, ఉప సర్పంచ్ నాల్ల రమేష్, వార్డ్ మెంబర్ కాలేరు మల్లయ్య, నరేటి కొమురయ్య, డీలర్ల సంఘం మండల అధ్యక్షులు గొర్రె వెంకన్న ,వల్లాల రాజేందర్, వల్లాల శ్రావణ్, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆరోగ్యకరమైన దేశ నిర్మాణానికి ఆర్థిక కార్యకలాపాల్లో మహిళల సహకారం అవసరం





/హన్మకొండ (
తెలంగాణ స్టేట్ కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో డిపార్టుమెంటు అఫ్ కామర్స్,బిజినెస్ మేనేజ్మెంట్ పింగిలి కాలేజి ఏర్పాటు చేసిన రోల్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఇన్ ప్రమోటింగ్ ఉమెన్ ఎంటర్ప్రినియర్షిప్ ఇన్ ఇండియా రెండు రోజుల నేషనల్ సెమినార్ హన్మకొండ లోని వడ్డేపల్లి పింగిళి కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ అభివృద్ధి అనేది ఆర్థిక, సామాజిక,రాజకీయ కోణాలను కలిగి ఉంటుంది.మొత్తం జనాభాలో 50 శాతం ఉన్న మహిళల అభివృద్ధి లేకుంటే అసంపూర్ణంగా ఉంటుంది కాబట్టి,ఆరోగ్యకరమైన దేశ నిర్మాణానికి ఆర్థిక కార్యకలాపాల్లో మహిళల సహకారం చాలా అవసరం.వ్యాపార యాజమాన్యం,వ్యాపార సృష్టి యొక్క చర్య మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తుంది,వారి ఆర్థిక బలాన్ని,సమాజంలో స్థానాన్ని పెంచుతుంది.అందువల్ల అన్ని రకాల వ్యాపారాలలో 25% కంటే ఎక్కువగా ఉన్న ఆర్థిక వ్యవస్థలోని అన్ని విభాగాలలో మహిళా-వ్యాపారవేత్తలు గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నారన్నారు.గణాంకాల ప్రకారం, బాగా అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలో స్త్రీలకు వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెందడానికి స్వేచ్ఛ ఉంది.భారతదేశంలో,సమాజంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు.ఏ దేశమైనా సర్వతోముఖా భివృద్ధికి మహిళా అభివృద్ధి కీలకమైన దశ,భారత ✓దేశంలో ఆధునిక 21వ శతాబ్దంలో,మహిళలు ముందుకు సాగడానికి,దేశాభివృద్ధిలో సహకరించ ✓డానికి అనేక సౌకర్యాలు,సహాయాన్ని అందించారు భారతదేశంలోని మహిళా పారిశ్రామికవేత్తలకు ఆర్థిక కొరత,మార్గదర్శకత్వం లేకపోవడం,అవగాహన ప్రేరణ లేకపోవడం వలన మహిళా అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పింగిలి కాలేజి అధ్యాపకులు,ఈ విశ్రీనివాసరావు,పోతుల శ్రీమాన్,బంకసంపత్‌యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్, దేశ అభివృద్ధి కోసం...

- నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఏర్పాటు, ఇయర్ 2024
- నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్, ఇయర్ 2024 టీం ఏర్పాటు, దేశ అభివృద్ధి కోసం ప్రతిజ్ఞ

కేసముద్రం/నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మోహన్ ఎన్ఐటి వరంగల్, కేసముద్రం వాస్తవ్యులు మాట్లాడుతూ, ఈ క్రొత్త సంవత్సరం 2024 కి నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఏర్పాటు, దేశ అభివృద్ధిలో తమ వంతు ఫౌండేషన్ భాగస్వామ్యం కావాలని ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు. ఫౌండేషన్ లీడర్షిప్ లో భాగంగా నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్స్ గ ప్రెసిడెంట్ డాక్టర్ బి. శంకర్ జనరల్ ఫిజిషియన్, జనరల్ సెక్రటరీ జె. జయకృష్ణ ఐఐటీ రోపార్, కోశాధికారి జె. భాస్కర్ బ్యాంకు మేనేజర్ లకు భాద్యత అప్పగించారు. ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గూగుల్ మీట్ లో మాట్లాడుతూ, మన వంతు టీం గ, మనకు అప్పగించిన భాద్యతను, న్యాయం చేస్తామని ప్రతిజ్ఞ చేసారు. ఫౌండేషన్ నాలుగు సేవ భాగాలు అయినా క్వాలిటీ విద్య, ఎంప్లాయిమెంట్, ఆరోగ్యం మరియు ప్రకృతి పరిరక్షణ పైన కోర్ కమిటీ లు ఏర్పాటు చేసి, దేశమంతటా తమ ఫౌండేషన్ సేవలను విస్తరించాలని నిర్ణయించారు. ఇలాంటి సేవ భావం వున్న దేశ ప్రజలు అందరూ తమ ఫౌండేషన్ లో భాగం అవ్వాలని, దేశంలో మొట్టమొదటి హ్యూమన్ చైన్ గ విస్తరించాలని కోరారు. వాలంటీర్ గ భాగస్వామ్యం అయ్యే ప్రజలు, స్వచ్ఛంద స్వంస్థలు, స్కూల్స్, కాలేజీలు, వేరే సంస్థలు తమ ఫౌండేషన్ వాట్సాప్ నెంబర్ o91 78927 82387 కి మెసేజ్ చేయాల్సిందిగా విజ్ఞప్తి చేసారు. జై విజ్ఞాన్, జై భారత్ అనే నినాదంతో ముందుకు వెళ్తున్నారు.




# సంపాదకీయం

## పెడబొబ్బలతో నిజాలను దాచలేరు !

గత పదేళ్ల బిఆర్ఎస్ పాలన అంతా అస్తవ్యస్తంగా ఉందన్న విషయం మెల్లగా ప్రజలకు అర్థం అవుతోంది. గోబెల్స్ ప్రచారాలతో ఊదరగొట్టిన కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులు, వందిమాగధులు ఇప్పుడు గట్టిగా సమాధానం చెప్పలేక పోతున్నారు. అప్పుల గురించి అడిగితే ఎదురుదాడి చేస్తున్నారు. అస్తవ్యస్థ పాలన గురించి నిగ్గదీస్తే కాంగ్రెస్ హామీలంటూ గగ్గోలు పెడుతున్నారు. వీరికితోడు బిజెపి కూడా స్వరం పెంచింది.

కాళేశ్వరంపై విచారణను సాగించడాన్ని స్వాగతించకుండా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. సిబిఐ విచారణ చేయించాలని అడ్డుపుల్లలు వేస్తున్నారు. విచారణ ఏదన్నద ఇముఖ్యం కాదు.. విచారణ సక్రమంగా జరగాలి. నిజంగానే కెసిఆర్ అవినీతిపై విచారణ చేయించాలన్న చిత్తశుద్ది బిజెపికి ఉంటే రాష్ట్రప్రభుత్వానికి సహకరించాలి. హుందాతనం కాపాడుకోవాలి. కానీ బిఆర్ఎస్‌కు వంతపాడేలా అప్పుడే విమర్శలు చేయడం సహించరాని విషయం. అలాగే బిఆర్ఎస్ తన పెడబొబ్బలతో ప్రజలను నమ్మించలేరు. ఎందుకంటే ప్రజలు నమ్మలేదు కనకనే బిఆర్ఎస్‌ను ఓడించారు. ఈ క్రమంలో పార్లమెంట్ ఎన్నికల్లో పొడుస్తామని బిఆర్ఎస్ నేతలు ముందుకు వస్తున్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా లేనందుకు ప్రజలు బాధపడుతున్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు నవ్వుకునేలా ఉన్నాయి. పదేళ్లపాటు ప్రజలకు దూరంగా..ప్రజలు వద్దనుకున్న నాయకుడు ఇప్పుడు ప్రజల్లోకి వెళతారని పార్టీ నేత హరీష్ రావు ప్రకటించారు. నిజంగానే ప్రజల్లోకి వెళ్లగలిగితే మంచిదే. కానీ వెళ్లేముందు శ్వేతపత్రా లపై, అప్పులపై, ఆస్తులపై నిజాలు వెల్లడించేలా ముందుకు సాగాలి. ప్రజలను బురిడీ కొట్టించేందుకు కాకుండా వాస్తవాలు చెప్పగలగాలి. ఎందుకంటే ఇప్పటి వరకు బిఆర్ఎస్ నేతలు అబద్దాలతోనే తమ రాజకీయం గడిపారు.



ప్రభుత్వం మారినా అబద్దాలతోనే ముందుకు సాగుతున్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయతో అక్రమాలకు తెరతీసి వేలకోట్లు దుర్వినియోగం చేశారు.అంతుకుమించి అన్నట్లుగా కాళేశ్వరం లో లొసుగులు బయటపడ్డాయి. అబద్దాలు చెప్పి ప్రజల ఓట్లను కొల్లగొట్టడం సాధ్యం కాదని గుర్తించాలి. రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై బీఆర్ఎస్ దృష్టి సారించింది. తుంటి ఎముకకు ఆపరేషన్ చేయించుకున్న బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ గత కొద్ది రోజులుగా తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఫిబ్రవరి నుంచి కేసీఆర్ ప్రజల్లోకి వస్తారని హరీష్ రావు ప్రకటించారు. అంటే పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికే అని వేరుగా చెప్పాల్సి న పని లేదు. తెలంగాణ భవన్‌లోను పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారని, గులాబీ నేతలకు, కార్యకర్తలను కలుస్తారని ఆ పార్టీ ముఖ్య నేతలు ప్రకటిస్తున్నారు. ఇవన్నీ చూస్తుంటే పార్లమెంట్ ఎన్నికల ముందు క్యాడర్ లో ఉత్సాహాన్ని నింపడం, ప్రజల్లోకి వెళ్లి రాజకీయాలు చేసేందుకు సిద్దమవుతు న్నట్లు తెలుస్తోంది. ఓ ప్రాంతీయ పార్టీగా ఇలా చేయాల్సిందే. ప్రజల్లో ఉండాల్సిందు. ఓట్లు అడగాల్సిందే. కానీ గత పదేళ్లలో ఇది జరగలేదనే ప్రజలు దూరం పెట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ- కాంగ్రెస్‌లకు దీటుగా ప్రచారం చేయడాన్ని ఎవరూ కాదనలేరు. అలాగే అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం కూడా సిగ్గుచేటు. పదేళ్లలో ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చలేక పోయిన బిఆర్ఎస్ అప్పులకుప్పను తయారు చేసింది. ఇలాంటి వారికి ఎదుటి పక్షాలను విమర్శించే అర్హత లేదు. చేసిన తప్పులను ఒప్పు కుంటే ప్రజలు కూడా ఆశీర్వదిస్తారు. ఇకపోతే పోయిన పరువును కాపాడుకునే ప్రయత్నాల్లో భాగంగానే పార్లమెంట్ ఎన్నికల్లో బలపడాలని బిఆర్ఎస్ చూస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎదురుదాడి చేస్తే ట్లు రాలుతాయని అనుకుంటున్నారు. బలమైన అభ్యర్థులను బరిలో దింపాలన్న యోచనలో గులాబీదళం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందు కోసం గెలిచిన ఎమ్మెల్యేలు, ఓడిపోయిన వారిలో

ముఖ్యులను బరిలోకి దింపే యోచనలో ఉన్నట్లు సమాచారం. అవసరం అయితే కేసీఆర్ సహా కేటీఆర్ కూడా పార్లమెంట్‌కు పోటీ చేసే అవకాశం లేకపోలేదని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఈ దిశగా కేసీఆర్ ఆలోచిస్తున్నట్లు ఆ పార్టీలో చర్చ సాగుతోంది. ప్రస్తుత ఓటమి నుంచి పార్టీ క్యాడర్‌ను బయట పడేయాలంటే కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని భావిస్తున్నారు. అందులో భాగంగా మల్కాజ్‌గిరి స్థానం నుండి కేటీఆర్, మెదక్ నుండి కేసీఆర్, కరీంనగర్ నుండి వినోద్ కుమార్, పోటీ చేస్తారని భావిస్తున్నారు. బిఆర్ఎస్ ముఖ్య నేతలు పార్లమెంట్ బరిలో దిగాలని, ఎక్కువ స్థానాలు గెలవడం ద్వారానే శాసనసభ ఎన్నికల్లో కోల్పోయిన ప్రాభవం పార్టీకి మళ్లీ దక్కుతుందని భావిస్తున్నారు. అయితే ఎన్నికల్లో పోటీకి ప్రాతిపదిక ఉండాలి. ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారో చెప్పాలి. ఎందుకు పదేళ్లపాటు ప్రజలను డార్క్‌లో పెట్టారో చెప్పాలి. ఎందుకు నిరంకుశంగా వ్యవహరించారో చెప్పగలిగే ధైర్యం చేయాలి. ఎక్కువ సంఖ్యలో ఎంపీలు పార్టీ నుండి గెలిస్తే జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించవచ్చన్నవ్యూహంతో గులాబీదళం ఉన్నట్లు పార్టీ ముఖ్యనేతలు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. బిజెపితో పొత్తుకు అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. బిజెపి కూడా బిఆర్ఎస్‌లాగానే విమర్శలు చేయడం సిగ్గుచేటు. బిఆర్ఎస్ అవినీతిపై గంభీరమైన ఉపన్యా సాలు ఇచ్చిన నేతలు ఏనాడూ విచారణకు ఆదేశించలేదు. కాళేశ్వరం కెసిఆర్‌కు ఎటిఎం అంటూ ప్రగల్భాలు పలికిన నేతలు విచారణ చేయించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత వారు విచారణకు ఆదేశిస్తే.. దానిని స్వాగతించకుండా సిబిఐ విచారణ చేయించలేదని కిషన్ రెడ్డి అనడం బిఆర్ఎస్‌ను వెనకేసుకుని రావడం తప్ప మరోటి కాదు. సిబిఐ విచారణల్లో ఎన్ని నిజాలు రాబట్టారో చేపట్టాలి. అవినీతిని విచారించడం ముఖ్యం. అందుకు కేంద్రం కూడా సహకరించాలి. అలాగే రాష్ట్ర అభివృద్ది కోసం కిషన్ రెడ్డి కూడా తనవంతు సహకారం అందించి హుందాగా వ్యవహరించాలి. రాష్ట్ర అభివృద్ది విషయంలో రాజకీయాలు తగవు.

# నిజామాబాద్‌లో మనకే గెలుపు అవకాశాలు

### అసెంబ్లీ ఎన్నికల ఓట్లే ఇందుకు నిదర్శనం - నిజామాబాద్ పార్లమెంట్ సమీక్షలో కెటిఆర్

హైదరాబాద్,జనవరి8 2023 అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ సరళి పరిశీలిస్తే నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు . తెలంగాణ భవన్‌లో నిజామాబాద్ లోక్‌సభ స్థానం సన్నాహక సమావేశంలో మాట్లాడిన కేటీఆర్... కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి విజయం సాధించిందని విమర్శించారు. ఇప్పుడు వాటి అమలు చేయలేక సాకులు వెతుకుతోందన్నారు. నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ సరళి పరిశీలిస్తే బిఆర్ఎస్ పార్టీ ఓట్ల వారిగా నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో మొదటి స్థానంలో ఉందన్నారు కేటీఆర్. కాంగ్రెస్, బీజేపీ కన్నా బీఆర్ఎస్ ముందు వరుసలో ఉందని తెలిపారు. అయితే రాజకీయ పరిణామాలు చూస్తే లోక్‌శభ ఎన్నికల్లో త్రిముఖ పోరు ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. అసెంబ్లీ ఫలితాలతో సంబంధం లేకుండా తెలంగాణ ప్రజల ప్రయోజనాల ప్రాతినిధ్యం కోసం గట్టిగా కష్టపడాలన్నారు కేటీఆర్. రానున్న ఎన్నికల్లో కొట్లాడితే లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. భారత రాష్ట్ర సమితికి ఎన్నికల్లో గెలుపు ఓటములు కొత్త కాదని వివరించారు.


కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవడానికి అడ్డగోలుగా ఇచ్చిన హామీల సంఖ్య 6 గ్యారంటీలు కాదని 420 హామీలని విమర్శించారు కేటీఆర్. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పలు హామీలపైన మాట దాటేస్తోందని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా నిరుద్యోగ భృతి ఇవ్వలేమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తప్పించు కునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. అప్పులు, శ్వేత పత్రాల పేరుతో తప్పించుకునే డ్రామాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజల కోసం ఉద్దేశించిన అనే సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు కేటీఆర్. ఇప్పటికే నియోజకవర్గా నికి 3,000 మందికి ఇచ్చిన గృహ లక్ష్మి లబ్దిదారుల ప్రయోజనాలను పట్టించుకోకుండా ఆ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని ప్రకటించిందని తెలిపారు. దళిత బంధు లబ్దిదా రుల ఎంపిక పూర్తైన తర్వాత దానిపైన స్పందించడం లేదని వెల్లడించారు. దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి ఇలా ఇతర సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేస్తే ఆయా లబ్దిదారులతో కలిసి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. పేదలు, దళితులు, బీసీల ప్రయోజనాలకు దెబ్బకొట్టేలా కుట్ర చేస్తే ఊరుకోబోమన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రతిరోజు ఎంతమంది రైతులకు డబ్బులు వారి ఖాతాల్లో వేశామో ప్రజలకి అధికారికంగా వివరించే వాళ్లమని తెలిపారు కేటీఆర్. కానీ రైతుబంధు డబ్బులు వేయకుండా, కాంగ్రెస్ ఇప్పుడు మభ్య పెట్టే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. ఈ సంక్షేమ తెలంగాణలో ప్రభుత్వ పథకానికి ప్రజలను లైన్లలో నిలబెట్టి అందించిందో ప్రజలు




ఆలోచించాల న్నారు కేటీఆర్. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఇబ్బంది పెట్టేలా లైన్లో నిలబెట్టే దుస్థితికి కాంగ్రెస్ తీసుకువచ్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అస్తవ్యస్త పనితీరును, పరిపాలనను ఎప్పటికప్పుడు ఎండగట్టేలా పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు. ఎన్నికల్లో పార్టీ పని తీరుపరంగా కూడా కొన్ని మార్పు చేర్పులు అవసరం అన్నారు కేటీఆర్. పార్టీ కార్యకర్తగా ఆకాంక్షలకు అనుగుణంగా కచ్చితంగా మార్చుకుం టామని తెలిపారు. తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసం ఢిల్లీలో గులాబీ జెండా ప్రాతినిధ్యం ఉండా ల్సిందేనన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడేది గతంలో ఆయన ఇప్పుడైనా భవిష్యత్తులో అయినా భారత రాష్ట్ర సమితి మాత్రమే అన్నారు.

# కరోనకు ముందు జాగ్రత్తే మందు

**– హెచ్చరిస్తున్న వైద్యాధికారులు**



న్యూఢిల్లీ,జనవరి8: కరోనా విషయంలో శాస్త్రవేత్తల వివరాలు ప్రజ లను అయోమయానికి గురి చే స్తున్నాయి. జెఎన్- 1పెద్దగా ప్రమాదకారి కాదని శాస్త్రవేత్తలు అంటున్నా అది విస్తరిస్తూనే ఉంది. ఈ క్రమంలో ఏది నిజమన్నది ఇప్పుడు ప్రజల్లో మరింత ఆందోళనకు గురి చేస్తోంది. కొత్త వేరియంట్ తీవ్రత పెరిగింది. దేశవ్యాప్తంగా కేసులు పెరుగుతున్నాయి. మరోవైపు కరోనా కేసులు కూడా గతంలో ఎప్పుడూ లేనంతగా పెరుగుతున్నాయి. వందల్లో కేసుల నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ వేరియంట్ కారణంగా లక్షణాలు స్వల్పంగా ఉన్నప్పటికీ వైరస్‌ను లైట్ తీసుకోవద్దని వైద్య నిపుణులు హెచ్చరిస్తు న్నారు. కొవిడ్ కొత్త వేరియంట్ ఒక్కో దేశంలో ఒక్కోలా ఉండొచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ గతంలోనే హెచ్చరించింది. వేరియంట్ బయటపడినా మరణాల రేటు తక్కువగానే ఉంటుదని తెలిపారు. అయితే అన్నిచోట్ల ఇదే తరహాలో ఉంటుందని భావించలేమని వెల్లడించారు. గతంలో ఎన్నడూలేనంతగా సాంక్రమిక శక్తి కనిపిస్తోందని పేర్కొన్నారు. కేరళలో కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని.. హాస్పిటల్స్‌లో చేరే పరిస్థితులు కూడా ఎక్కువగానే ఉన్నట్టు ఆయన పేర్కొంటున్నారు. పాత వేరియంట్లు తీవ్రమైన న్యూమోనియాకు దారితీసి ఊపిరితిత్తుల పనితీరుపై ప్రభావం చూపగా.. కొత్త వేయింట్ జెఎన్ -1 శ్వాస వ్యవస్థ పైభాగంలో ప్రభావం చూపుతున్నట్లు అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయని చెప్పారు. వ్యాక్సిన్ తీసుకున్నా.. నిబంధనలు పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. వాస్తవానికి కరోనా బారిన పడినప్పటికీ తీవ్ర అనారోగ్యానికి గురికాకుండా రక్షణ కల్పించేందుకే వ్యాక్సిన్‌లను రూపొందించారని అన్నారు. వ్యాక్సిన్ తీసుకున్నవారు కూడా కరోనా బారినపడటానికి గల కారణాలను వివరించారు. వ్యాక్సిన్ తీసుకున్నాం గనుక కరోనా సోకే అవకాశం లేదనే అపోహతో చాలా మంది కరోనా నిబంధనలు పాటించడం లేదు. కరోనా బారిన పడినప్పటికీ స్వల్ప లక్షణాలే ఉండటంతో వ్యాక్సిన్‌లు తమ పనిని సమర్థవంతంగా నిర్వహిస్తు న్నాయని గుర్తించారు. బూస్టర్ డోసు తీసుకున్నవారికి ఇంకా మెరుగైన రక్షణ లభిస్తుందని వివరించారు. ముఖ్యంగా నగరాల్లో కొవిడ్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని.. వస్తున్న కేసుల్లో అత్యధికం ఇవేనని.. కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది.

# కోడిపందాలకు రంగం సిద్ధం

**గుట్టుచప్పుడుకాకుండా ఏర్పాట్లు - పలుచోట్ల పందాలకు లోపాయకారి ప్రచారం**



భీమవరం,జనవరి8 కోడిపందాలకు వ్యతిరేకంగా పోలీసుల ప్రచార కార్యక్రమాల నేపథ్యంలో కోడి పందేలు ఉంటాయా.. .ఉండవా. .అనే సందేహాలు నెలకొన్నాయి. అధికారులు ఎన్నిచెప్పినా పందేలు ఆడితీరాల్సిందేనని పందెం రాయుళ్లు పంతం పట్టారు. ఉభయగోదావరి జిల్లాల్లో ఇప్పుడు పందాలపైనే అంతా ఆసక్తి చూపుతు న్నారు. ఆంక్షలను కాదని ఎక్కడికక్కడ కొబ్బరి తోటల్లో రహస్య బరులు సిద్ధం చేస్తున్నారు. ఇటీవల కొన్నిచోట్ల పోలీసులు బరులపై దాడిచేసినా ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు వేగంగా చేస్తున్నారు. మరోపక్క ఎన్ని ఆంక్షలున్నా పందేలు జరగాల్సిందేని అధికార వైసీపీ నేతలు పట్టుదలగా ఉన్నారు. పోలీసుల ఆదేశాలతో పందేలు జరగకపోతే అధికార పార్టీ పరువుపోతుందని ఇప్పటికే అనేకచోట్ల ఎమ్మెల్యేలపై ఒత్తిడి తెస్తున్నారు. కీలకమైన పందేలు జరగకపోతే నియోజకవర్గంలో తలెత్తుకోలేమని, ప్రతిపక్ష పార్టీలు హేళన చేస్తాయని ఎమ్మెల్యేల వద్ద మొర పెడుతున్నారు. దీంతో క్యాడర్ అభిప్రాయాలకు అనుగుణంగా వ్యవహరించకపోతే తమ పరపతి పోతుందనే భయం ఎమ్మెల్యేలను వెన్నాడుతోంది. ఈ నేపథ్యంలో పండగ మూడు రోజులు పందేలు ఆడుకోవడానికి ఇబ్బంది రాదని, అంతా తాము.. ఒకరకంగా చెప్పాలంటే సంక్రాంతి సందడి అందరికంటే ముందే మొదలయ్యేది తూర్పులోనే. అదీ కోనసీమలో అయితే ఇక చెప్పక్కర్లేదు. అయితే ఈసారి పండక్కి కోడిపందేలకు అనుమతి లేదని జిల్లా అధికారులు ప్రకటించారు. కోడిపందేలపై నిషేధం ఉందని, ఇవి జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని హెచ్చరిస్తున్నారు. మండల స్థాయిలో రెవెన్యూ, పోలీసు, ఇతర అధికారులతో కూడిన బృందాలు నిఘా పెట్టి ఫోటోలు కూడా తీయించాలని సూచించారు. బ్యానర్లు, ఫ్లెక్సీలు, దండోరాలు వేయించాలన్నారు. అటు ఎక్కడికక్కడ పందేలకు బదులు సంప్రదాయ క్రీడలు ప్రోత్సహించాలంటూ సూచిస్తున్నారు. వాస్తవానికి గతేడాది సైతం జిల్లాలో కోడి పందేలకు అసలే మాత్రం అనుమతి లేదని పోలీసులు ముందునుంచీ విస్తృత ప్రచారం చేశారు. తీరా పండగ దగ్గరపడ్డాక మంత్రులు, ఎమ్మెల్యేల ఒత్తిడితో చూసీచూడనట్టు వదిలేశారు. ఇందుకోసం కోనసీమలో డివిజన్ స్థాయి నుంచి స్టేషన్ వరకు లక్షల్లో మామూళ్లు చేతులు మారాయి. ఎవరు ఎన్ని చెప్పినా కిందిస్థాయిలో అధికార పార్టీ నేతలను కాదని వారికి వ్యతిరేకంగా వెళ్లడానికి తహశీల్దార్లు, ఎస్‌ఐలు సాహసించలేని పరిస్థితి. పండగ మూడు రోజులు కావలసింది తీసుకుని చూసీచూడనట్టు వ్యవహరించడం షరామామూలుగా వస్తోంది. అయితే ఈసారి కూడా నిషేధాజ్ఞలు అంటూ ఎంత ప్రచారం చేసినా ఇబ్బందులు ఉండవనే ధీమా నేతలు, పందేరాయుళ్లలో నెలకొంది. అటు స్థానిక ఎమ్మెల్యేలు అంతా చూసుకుంటారనే ధీమాతో ఇప్పటికే పలువురు నేతల అనుచరులు తమ వారికి భరోసా ఇస్తున్నారు. దీంతో యథావిధిగా పందేలు జరుగుతాయనే ధీమాతో అనేకచోట్ల బరులు ముస్తాబవుతున్నాయి.

# భద్రాద్రి అభివృద్ది ప్రస్తావన వెనక్కి

### ఆలయ విస్తరణ ప్రకటనలతోనే సరి - మంత్రి తుమ్మలపైనే ఇప్పుడు ఆశలు

భద్రాచలం,జనవరి8 దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాద్రి పుణ్యక్షేత్రం మాస్టర్ ప్లాన్‌కు ఆదిలోనే హంసపాదు ఎదురయ్యింది. యాదాద్రి రతహాలో దీనిని నిర్మిస్తామని ఆనాటి సిఎం కెసిఆర్ ప్రకటించారు. ఇందుకుగాను ఆనాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, త్రిదండి రామనుజ చినజీయర్‌స్వామి పర్యవేక్షణలో భద్రాద్రి ఆలయాభివృద్ధి రూపశిల్పి ఆనంద్‌సాయి ఆధ్వర్యంలో మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేశారు. ఇప్పుడు సిఎం మారారు. పదేళ్లలో అభివృద్ది గురించి పట్టించుకోలేదు. ఆనాడు మాట ఇచ్చిన తుమ్మల నాగేశ్వర రావు ఇప్పుడుమళ్లీ మంత్రి అయ్యారు. కనుక దీనిపై మంత్రి తుమమల ఎలాంటి నిర్ణయం తీసుకుంటారా అని ఎదురు చూస్తున్నారు. ఇది పూర్తిస్థాయిలో అమలైతే ప్రపంచస్థాయిలో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా భద్రాచలం విరాజిల్లే అవకాశం ఉండేది. కానీ ఎందుకనో దీనికి అడుగు పడలేదు. అప్పట్లో కెసిఆర్ కూడా కేవలం యాదాద్రిపైనే దృష్టి కేంద్రీకరించారు. దీంతో భద్రాద్రితో పాటు, వేములవాడలకు మోక్షం మాత్రం దక్కలేదు. ఆగమ శాస్త్ర ప్రకారం శిల్పకళా నిపుణుల సూచనలతో పూర్తిగా రాతితోనే నిర్మిస్తారని ప్రచారం జరిగింది.



యాదాద్రి తరహాలోనే ఇక్కడి శ్రీ రామచంద్రస్వామివారి దేవాలయన్ని గొప్పగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. డెబ్బయి ఎకరాల్లో అభివృద్ధి విస్తరణ పనులకు తెలంగాణ సర్కారు సంకల్పించింది. ఇందులో భాగంగా సొంపైన రెండు ప్రాకారాలు, విశాలమైన మాడ వీధులు, భక్తులకు సవతి సౌకర్యాలు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించనున్నట్లు ప్రచారం చేశారు. 17వ శతాబ్దంలో రామదాసు ఈ ఆలయాన్ని నిర్మించిన తర్వాత ఆలయాన్ని ప్రస్తుతం 26వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆలయాన్ని రెండు లక్షల చదరపు అడుగులకు విస్తరిస్తామని అన్నారు. రామదాసు నిర్మించిన ప్రధాన ఆలయం యథాతథంగా ఉంటుందని, ఆళ్వార్ల ఆలయాలను ఉత్తరం, దక్షిణం వైపు నిర్మిస్తారని ప్రకటన చేశారు. లక్ష్మీ అమ్మవారు, రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయాలను శోభాయమానంగా తీర్చిదిద్దనున ్నట్లు చెప్పారు. ప్రాంగణంలో ఉన్న పొగడ చెట్టును కలుపుతూ రామకోటి రాసేందుకు ప్రత్యేక వేదిక ఏర్పాటు చేస్తామన్నారు. స్వామి వారికి ప్రత్యేక వంటశాల, యాగశాల నిర్మిస్తామని తెలిపారు. మాడ వీధుల్లో నిత్యం స్వామివారి సేవలు సాగేలా అభివృద్ధి జరుగుతుందన్నా న్నరు. తిరుపతిలో గతంలో ఉన్న వెయ్యి కాళ్ల మండపం మాదిరిగా నిత్య కల్యాణాలు నిర్వహించేందుకు ప్రత్యేక మండపాన్ని నిర్మిస్తారని ప్రకటించారు. దీనికి సంబంధించిన ప్లాన్ కూడా సిద్దం అయ్యిందని పలు సందర్భాల్లో నాటి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటించారు. కానీ పదేళ్లయినా దీని అతీగతీ లేకుండా పోయింది. ఏమయ్యిందో కానీ ఎక్కడా ప్రస్తావన కూడా రావడం లేదు. దీంతో ఇప్పుడు మంత్రి తుమ్మల మళ్లీ దీనిపై ఏదైనా ప్రకటన చేస్తారా..అడుగు ముందుకు పడుతుందా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# పార్లమెంట్ ఎన్నికలపై కసరత్తు

**– భేటీ అయిన బిజెపి అగ్రనేతలు**
**–పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జుల నియామకం**

హైదరాబాద్,జనవరి8 అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది స్థానాల్లో అనూహ్య విజయం సాధించిన బీజేపీ పార్లమెంటు ఎన్నికలకు సమాయత్తం అవుతున్నది. ఇన్నాళ్లు పట్టణాలు, నగరాలకే పరిమితమైన పార్టీ మరింత పుంజుకోవాలని చూస్తున్నది. ప్రస్తుతం ఉన్న స్థానాలతోపాటు మరిన్ని ఎంపీ సీట్లలో గెలుపొందా లని లక్ష్యంగా పెట్టుకున్నది.

ఇందులో భాగంగా లోక్‌సభ నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలను నియమించింది. 8 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీకి పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. బీజేపీ కార్యాలయంలో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం ప్రారంభమైంది. బన్సల్, తరుణ్ చుగ్, బండి సంజయ్, డీకే అరుణ, లక్ష్మణ్, ఈటల, ధర్మపురి అర్వింద్, చాడా సురేష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. పార్లమెంట్ ఎన్నికలకు అభ్యర్థులు, అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించినట్టు సమాచారం. మెజారిటీ సీట్లు గెలుపే లక్ష్యంగా కమలం పార్టీ వ్యూహాలు రచిస్తోందిఅసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఎంపికపై కూడా కోర్ కమిటీ చర్చిస్తోంది. ముఖ్యంగా నేతల మధ్య గ్యాప్‌పై బీజేపీ జాతీయ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. సమన్వయం చేసే బాధ్యతను కిషన్ రెడ్డికి బీజేపీ అగ్రనేత అమిత్ షా అప్పగించినట్టు తెలుస్తోంది. 35 శాతం ఓట్ షేర్‌తో పాటు.. పది పార్లమెంటు స్థానాల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ ప్రణాళికలు రచిస్తోంది. సంస్థాగతంగా పార్టీలో మార్పులు చేర్పులపై నేతలు చర్చించనున్నారు.

ఈ క్రమంలో పార్లమెంట్ సెగ్మెంట్లకు ఇన్‌ఛార్జీలను నియమి ం చారు. ఆదిలాబాద్– పాయల్ శంకర్, పెద్దపల్లి– రామారావు, నిజామాబాద్– ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, జహీరాబాద్– వెంకటరమణా రెడ్డి,మెదక్– హరీష్‌బాబు,కరీంనగర్–ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా,మల్కాజ్‌గిరి– రాకేష్ రెడ్డి,

సికింద్రాబాద్– లక్ష్మణ్,హైదరాబాద్ – రాజాసింగ్,చేవెళ్ల– వెంకట్ నారాయణ రెడ్డి,మహబూబ్‌నగర్– రామచంద్ర రావు, నాగర్‌కర్నూల్– మాగం రంగారెడ్డి, నల్గొండ– చింతల రాంచంద్రారెడ్డి, భువనగిరి– ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, వరంగల్– మర్రి శశిధర్ రెడ్డి, మహబూబ్‌నగర్– గరికపాటి రామ్మో హన్‌రావు ఖమ్మం– పొంగులేటి సుధాకర్‌రెడ్డిలు నియామకం అయ్యారు.




# ఆ విమానం మోడల్ అంబానీకీ ఉంది!

వాషింగ్టన్: బిలియనీర్ ముకేశ్ అంబానీ (%వీబనవంష్ట్ర ాూంఎుఖఅఅ%) నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కూ బోయింగ్ 737-9 మ్యాక్స్ విమానం ఉంది.ఈ విమానాల భద్రతపై ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. అమెరికా గగనతలంలో తలుపు ఊడినప్పటికీ.. పెనుప్రమాదం నుంచి తప్పించుకున్న అలస్కా ఎయిర్‌లైన్స్ విమానం ఈ మోడల్‌కు చెందినదే.
ోయింగ్ 737-9 మ్యాక్స్ మోడల్ ఉన్న ఏకైక కార్పొరేట్ కంపెనీ రిలయన్స్ మాత్రమేనని విమానయాన సమాచార నిర్వహణ సంస్థ సిరియం ద్వారా తెలుస్తోంది. గత ఏడాదిలోనే కంపెనీ దీన్ని కొనుగోలు చేసినట్లు సమాచారం. టీ7-లోటస్ పేరిట దీన్ని రిజిస్టర్ చేయించినట్లు తెలుస్తోంది. దీనితో పాటు రిలయన్స్ వద్ద రెండు ఎంబ్రార్ ఎస్ఏ ఈఆర్‌జే 145, ఎయిర్‌బస్ ఏ319 విమానాలుబీ రెండు హెలికాప్టర్లు ఉన్నాయి.తలుపు ఊడిన ఘటన నేపథ్యంలో బోయింగ్ 737-9 మ్యాక్స్



విమానాలన్నింటినీ ప్రపంచవ్యాప్తంగా తక్షణం నిలిపివేయాలని అమెరికా 'ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్' ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మొత్తం 171 విమానాలు ఆయా విమానాశ్రయాల్లో నిలిచిపోయాయి.

# టాటా ఈవీ ప్రియులకు గుడ్ న్యూస్..




ప్రపంచవ్యాప్తంగా ఈవీ వాహనాలపై ప్రజలు ఎక్కువ మక్కువ చూపుతున్నారు. ముఖ్యంగా భారతదేశంలో పెరుగుతున్న పెట్రోల్ ధరల నుంచి రక్షణకు అందరూ ఈవీలను ఆశ్రయిస్తున్నారు.

ప్రభుత్వాలు కూడా పెరుగుతున్న కాలుష్యం నుంచి రక్షణకు ఈవీలను ప్రోత్సహిస్తున్నాయి. అయితే ఈవీ వాహనాల్లో ముఖ్యంగా టూ వీలర్స్ ఎక్కువ ప్రజాదరణ పొందాయి. మైలేజ్ సంబంధిత భయాలతో ఈవీ కార్లు సేల్స్ అనుకున్నంతగా లేవు. అయితే మారిన టెక్నాలజీ నేపథ్యంలో ఈవీ కార్లు కూడా మతిపోయే మైలేజ్‌తో వస్తున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ టాటా మోటార్స్ మైక్రో ఎస్‌యూవీ పంచ్‌కు సంబంధించిన ఎలక్ట్రిఫైడ్ వెర్షన్ గురించి మంచి గుడ్ న్యూస్‌ను అందించింది. టాటా కంపెనీకు సంబంధించిన ఎంట్రీ లెవల్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ అయిన పంచ్ ఈవీ బుకింగ్స్ ఓపెన్ చేస్తున్నట్లు ప్రకటించింది. టాటా పంచ్ ఈవీ గురించి వివరాలను తెలుసుకుందాం.
కొత్త టాటా పంచ్ ఈవీ కంపెనీకు సంబంధించి కొత్త యాక్టీ ఈవీ ఆర్కిటెక్చర్‌పై అభివృద్ధి చేశారని కంపెనీ పేర్కొంది. ఈ ఈవీల కోసం అభివృద్ధి చేసిన టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ నుంచి వచ్చిన కొత్త ఆర్కిటెక్చర్ అని కంపెనీ పేర్కొంటుంది. టాటా పంచ్ ఈవీ ఆర్కిటెక్చర్ ఆధారంగా భారతీయ మార్కెట్లోకి ప్రవేశించిన మొదటి ఈవీ అని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. టాటా మోటార్స్ తన మైక్రో ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ, పంచ్ ఈవీ కోసం రూ. 21,000 బుకింగ్ మొత్తానికి బుకింగ్‌లను కూడా ప్రారంభించింది. టాటా పంచ్ ఈవీ కోసం బుకింగ్‌లను ఆన్‌లైన్‌లో ప్రారంభించిన అలాగే దేశవ్యాప్తంగా అధీకృత టాటా మోటార్స్ డీలర్‌షిప్‌ల ద్వారా కూడా బుకింగ్లను అందుబాటులో ఉంచింది.

# జీకి భారీ షాక్..

## 'సోనీ సంచలన నిర్ణయం!'

ప్రముఖ మీడియా దిగ్గజం సోనీ గ్రూప్ కార్పొరేషన్ సంచలన నిర్ణయం తీసుకోనుంది. భారత్‌కు చెందిన జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ (జీల్)తో కుదుర్చుకున్న విలీన ఒప్పందాన్ని రద్దు చేసుకోనున్నట్లు తెలుస్తోంది.జపాన్‌కి చెందిన డైవర్సిఫైడ్ దిగ్గజం సోనీ గ్రూప్.. జీతో పెట్టుకున్న విలీన ఒప్పందాన్ని రద్దు చేసుకోనుందని, అందుకు ఆ సంస్థ ఫౌండర్ గ్రూప్ ఛైర్మన్ సుభాష్ చంద్ర, కుమారుడు సీఈఓ పునిత్ గోయెంక్ కారణమని తెలుస్తోంది.




### 2021లో ఒప్పందం

2021లో ఇరు సంస్థలు కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం.. సోనీ – జీ విలీనం తర్వాత ఓ కొత్త సంస్థను ఏర్పాటు చేస్తారు. దానికి మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓగా పునిత్ గోయెంకా బాధ్యతలు చేపట్టాలి. ఆయన నియామకాన్ని సోనీ గ్రూప్‌తో పాటు సోనీ పిక్చర్ నెట్ వర్క్ ఇండియా సీఈఓ ఎన్‌పీసింగ్‌తో పాటు ఇతర డైరెక్టర్లు ఆమోదం పొందాల్సి ఉంది.సెబీ మధ్యంతర ఉత్వరులు అయితే ఈ రెండు సంస్థల మధ్య విలీన ప్రక్రియ చివరి దశలో ఉందనగా.. గత ఏడాదిలో జీ మీడియా సంస్థ నుంచి నిధులు మళ్లించారంటూ పలు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో సెబీ జీ మీడియా యాజమాన్యంపై చర్యలకు ఉపక్రమించింది. జీ వ్యవస్థాకుడు సుభాష్ చంద్ర, సీఈఓ పునీత్ గోయెంకాపై సెబీ మధ్యంతర ఉత్వర్వులు జారీ చేసింది.

పునీత్ గోయెంకాకు సెబీ ఆదేశాలు అందులో గ్రూప్ ఛైర్మన్ సుభాష్ చంద్ర, ఆయన తనయుడు పునీత్ గోయెంకా ఏ నమోదిత సంస్థలోనూ డైరెక్టర్ లేదా ఇతర ఎలాంటి కీలక పదవుల్లో ఉండొద్దని ఆదేశించింది. దీంతో సుభాష్, గోయెంకాలు సెబీ ఆదేశాలపై స్టే ఇవ్వాలని కోరుతూ సెక్యూరిటీస్ అప్పిలేట్ ట్రైబ్యునల్ (ఎస్ఏటీ)ని ఆశ్రయించారు. అక్కడ వారికి చుక్కెదురైంది. దీంతో జీ, సోనీ విలీనం సందిగ్ధం నెలకొంది.పునిత్ నాయకత్వంపై నీలినీడలు తాజాగా పరిణామాలతో జీ సీఈఓ పునిత్ గోయెంకా విలీన సంస్థకు నాయకత్వం వహిస్తారా? లేదా? అనే అంశంపై ప్రతిష్టంభన కారణంగా సోనీ, జీ మీడియాతో పెట్టుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని చూస్తోంది.కొత్త కంపెనీకి గోయెంకా నేతృత్వం వహిస్తారని 2021లో సంతకం చేసిన ఒప్పందం కాగా, సెబీ ఉత్వర్వులతో సోనీ ఆయనను సీఈఓ ఉండేందుకు అంగీకరించడం లేదని తెలుస్తోంది.విలీనానికి అవసరమైన కొన్ని షరతులు నెరవేరలేదని పేర్కొంటూ, ఒప్పందాన్ని ముగించడానికి జనవరి 20 పొడిగించిన గడువులోపు రద్దు నోటీసును దాఖలు చేయాలని సోనీ యోచిస్తోంది. ఇరుపక్షాల మధ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయి. గడువులోపు ఇంకా స్పష్టత రావొచ్చని సమాచారం.



# పెనర్ వేటలో ఆస్ట్రేలియా..

## మరో వార్నర్ వస్తాడా?

క్రీజులో అడుగుపెడితే చాలు బాదుడే అతని మంత్రం. ఆరంభం నుంచే భారీ షాట్లతో చెలరేగడం అతని నైజం. ప్రత్యర్థి బౌలర్ల లయను దెబ్బతీసి మానసికంగానూ పైచేయి సాధించడం అతని వ్యూహం.

దిగ్గజాల నిష్క్రమణ తర్వాత సంధి దశలో ఉన్న ఆస్ట్రేలియా జట్టులో ఓపెనర్‌గా అతను నిలదొక్కుకున్న తీరు.. అద్భుత ప్రదర్శనతో పరుగుల వేటలో సాగిన వైనం గురించి ఎంత చెప్పినా తక్కువే. దాదాపు దశాబ్దానికిపైగా కంగారూ జట్టు ప్రధాన ఆటగాడిగా కొనసాగిన ఆ క్రికెటరే.. డేవిడ్ వార్నర్ (%ఖుజఅఎ ఝుతీఅవతీ%). ఇప్పుడు టెస్టులు, వన్డేలను అతను వదిలేశాడు. టీ20ల్లోనే కొనసాగుతానని చెప్పాడు. మరి వార్నర్ లాంటి మరో ఆటగాడు ఆస్ట్రేలియాకు దొరుకుతాడా? టెస్టులు, వన్డేల్లో ఓపెనర్‌గా ఆడేది ఎవరు?

ప్రత్యేక ముద్ర
ఇన్నింగ్స్ ఆరంభం కాగానే బ్యాటింగ్‌కు వచ్చామా.. వికెట్ పడగానే పెవిలియన్‌లో వెళ్లి కూర్చున్నామా.. ఫీల్డర్‌గా మైదానంలో ఉన్నామా.. అంటే ఉన్నామా అన్నట్లు వార్నర్ ఉండేవాడు కాదు. అలా ఉంటే వార్నర్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరమే లేదు. శతాబ్దానికి పైగా చరిత్ర ఉన్న క్రికెట్లో వేలాది మంది ఆటగాళ్లు వచ్చారు. ఆట నుంచి నిష్క్రమించారు. కానీ ఇందులో కొద్దిమంది మాత్రమే ఆటపై తమదైన ముద్ర వేశారు. ఇలాంటి ఆటగాళ్ల వీడ్కోలు క్రికెట్ ప్రపంచానికి బాధ కలిగిస్తుంది. వార్నర్ కూడా ఇలాంటి కోవకు చెందిన ఆటగాడే. బౌలర్లపై పైచేయి సాధించాలనే కసితో అతని బ్యాటింగ్, ఎలాగైనా బంతిని ఆపాలనే సంకల్పంతో ఫీల్డింగ్.. ఇలా బరిలో దిగితే చాలు జట్టు కోసం వంద శాతం కష్టపడే ఆటగాడు అతను.

# సౌతాఫ్రికా విధ్వంసకర ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్ సంచలన నిర్ణయం




సౌతాఫ్రికా విధ్వంసకర ఆటగాడు, పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆ జట్టు వికెట్‌కీపర్ హెన్రిచ్ క్లాసెన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. టెస్ట్ క్రికెట్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించాడు.

తన రిటైర్మెంట్ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపాడు.

టెస్ట్‌ల నుంచి తప్పుకునే విషయమై ఆలోచిస్తూ పలు నిద్ర లేని రాత్రులు గడిపానని, తన నిర్ణయం సరైందా కాదా అని చాలా మదన పడ్డానని, అంతిమంగా టెస్ట్‌లకు గుడ్‌బై చెప్పాలని నిర్ణయించుకున్నానని క్లాసెన్ ఓ స్టేట్‌మెంట్ ద్వారా వెల్లడించాడు. మొత్తానికి తాను తీసుకున్న నిర్ణయం చాలా కఠినమైందని, తన ఫేవరెట్ ఫార్మాట్ నుంచి అర్ధంతరంగా తప్పుకుంటున్నందుకు చాలా బాధగా ఉందని తెలిపాడు.

32 ఏళ్ల క్లాసెన్ సౌతాఫ్రికా తరఫున కేవలం నాలుగు టెస్ట్‌లు మాత్రమే ఆడాడు. 2019లో టెస్ట్ ఫార్మాట్‌లోకి అడుగుపెట్టినప్పటికీ.. డికాక్ అప్పటికే జట్టులో స్థిరపడిపోయినందున క్లాసెన్‌కు సరైన అవకాశాలు రాలేదు. ఇప్పుడు కూడా సౌతాఫ్రికా సెలెక్టర్లు టెస్ట్ జట్టులోకి క్లాసెన్‌ను తీసుకోవట్లేదు

. విధ్వంసకర ఆటగాడు కావడంతో క్లాసెన్‌పై లిమిటెడ్ ఓవర్స్ ప్లేయర్‌గా ముద్ర పడింది. అందుకే అతనికి సరైన అవకాశాలు రాలేదు.

పైగా అతనికి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయాడు. 4 టెస్ట్‌ల్లో క్లాసెన్ కేవలం 104 పరుగులు మాత్రమే చేశాడు
. అలాగే 10 క్యాచ్‌లు, 2 స్టంపౌట్లు చేశాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో క్లాసెన్‌కు మంచి రికార్డే ఉంది. అతను 85 మ్యాచ్‌ల్లో 46.09 సగటున పరుగులు చేశాడు. వన్డే, టీ20ల్లో క్లాసెన్‌కు ఘనమైన రికార్డు ఉంది. 54 వన్డేల్లో 4 సెంచరీలు, 6 అర్ధసెంచరీల సాయంతో 40.1 సగటున 1723 పరుగులు చేసిన క్లాసెన్.. 43 టీ20ల్లో 4 అర్ధసెంచరీల సాయంతో 147.6 స్ట్రయిక్‌రేట్‌తో 722 పరుగులు చేశాడు.

# పాకిస్తాన్ వైస్ కెప్టెన్‌గా మొహమ్మద్ రిజ్వాన్



పాకిస్తాన్ టీ20 జట్టు వైస్ కెప్టెన్‌గా మొహమ్మద్ రిజ్వాన్ ఎంపికయ్యాడు. వన్డే వరల్డ్‌కప్ అనంతరం కెప్టెన్‌గా బాబర్ ఆజమ్ తప్పుకోవడంతో పాక్ టీ20 జట్టుకు కెప్టెన్‌గా షాహీన్ అఫ్రిది ఎంపిక కాగా..తాజాగా అఫ్రిదికి డిప్యూటీగా రిజ్వాన్ ఎంపిక చేశారు పాక్ సెలెక్టర్లు. త్వరలో న్యూజిలాండ్‌తో జరుగనున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ నుంచి అఫ్రిది, రిజ్వాన్ బాధ్యతలు చేపడతారు.కాగా, ఐదు మ్యాచ్‌ల సిరీస్ కోసం పాక్ న్యూజిలాండ్ గడ్డపై ల్యాండ్ అయ్యింది. జనవరి 12, 14, 17, 19, 21 తేదీల్లో ఆక్లాండ్, హామిల్టన్, డునెడిన్, క్రైస్ట్ చర్చ్ వేదికలుగా ఐదు టీ20లు జరుగనున్నాయి. బాబర్ ఆజమ్ పాక్ కెప్టెన్‌గా తప్పుకున్న తర్వాత ఆ దేశ టెస్ట్ జట్టుకు షాన్ మసూద్ కెప్టెన్‌గా ఎంపికైన విషయం తెలిసిందే. టెస్ట్, టీ20 జట్లకు కెప్టెన్లను ప్రకటించిన పీసీబీ వన్డే జట్టు కెప్టెన్‌ను ఎంపిక చేయాల్సి ఉంది.ఇదిలా ఉంటే, ఇటీవలే ఆస్ట్రేలియాతో మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడిన పాక్.. 0-3 తేడాతో సిరీస్‌ను కోల్పోయింది. ఈ సిరీస్ మొత్తం పాక్ పేలవ ప్రదర్శన కనబర్చి దారుణ పరాభవాన్ని మూటగట్టుకుంది. న్యూజిలాండ్‌తో ఐదు టీ20లకు పాక్ జట్టు: షాహీన్ అఫ్రిది (కెప్టెన్), ఆమిర్ జమాల్, అబ్బాస్ అఫ్రిది, ఆజం ఖాన్ (వికెట్ కీపర్), బాబర్ ఆజం, ఫఖర్ జమాన్, హారిస్ రౌఫ్, మహ్మద్ నవాజ్, మహ్మద్ రిజ్వాన్ (వైస్ కెప్టెన్) , మహ్మద్ వాసిం జూనియర్, సాహిబ్జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, ఉసామా మీర్, జమాన్ ఖాన్

# విజయ్ దేవరకొండ.. రష్మికల పెళ్లి




మరోమారు జోరుగా పుకార్లు..షికారు చిత్రరంగంలో పుకార్లు సమజమే. కొన్ని పుకార్లు అప్పుడప్పుడూ నిజం అవుతుంటాయి. అయితే కొన్నిసార్లు వీటిని తట్టుకోవడం కూడా కష్టమే. టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. ఇటీవలే విజయ్ దేవరకొండ ఖుషి సినిమాతో ప్రేక్షకుల ముందుకురాగా.. రష్మిక యానిమల్‌తో ఏకంగా బ్లాక్ బస్టర్‌నే ఖాతాలో వేసుకుంది. అయితే ఈ ఇద్దరూ గతకొంత కాలంగా వీళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్ళి కూడా చేసుకుంటారని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనికి తోడు అప్పుడప్పుడు వీరిద్దరూ కలిసి ఒకే లోకేషన్‌లో దిగిన ఫోటోలను వేర్వేరుగా ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ ఆ వార్తలకు మరింత బలం చేకూర్చుతున్నారు. ఇదిలావుంటే.. వీరికి సంబధించిన మరో న్యూస్ తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇంతకీ ఆ విషయం ఏంటంటే.. ఈ టాలీవుడ్ స్టార్స్ త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారట. పెళ్లికి సంబంధించిన ఏర్పాట్లు కూడా స్టార్ట్ అయినట్లు సమాచారం. ఇక ఫిబ్రవరి రెండవ వారంలో ఇద్దరూ తమ ఎంగేజ్‌మెంట్‌కు సంబంధించిన వార్తను అధికారికంగా ప్రకటించనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇక ఇది చూసిన అభిమానులు ఇది ఫేక్ న్యూస్ అని అంటుడగా.. మరికొందరు వీరిద్దరి జోడి బాగుంటుందని, క్యూట్ పెయిర్ అని కామెంట్స్ చేస్తున్నారు.





# హనుమాన్ వసూళ్లలో 5 చొప్పున అయోధ్యకే

చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయే ఘట్టం అయోధ్య రామమందిర నిర్మాణం. అటువంటి గొప్ప ఆలయ ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉందని నటుడు చిరంజీవి అన్నారు. ఈ నెల 22న కుటుంబ సమేతంగా రామ మందిర ప్రారంభోత్సవానికి అయోధ్య వెళ్తున్నాను. ఈ 'హను-మాన్' సినిమాకు అమ్ముడుపోయిన ప్రతి టికెట్ నుంచి అయిదు రూపాయలు అయోధ్య రామమందిరానికి కానుకగా ఇవ్వనున్నట్టు నిర్మాత ప్రకటించారు. ఇది నిజంగా హర్షణీయం' అని చిరంజీవి అన్నారు. తేజ సజ్జా హీరోగా ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో కె.నిరంజన్‌రెడ్డి నిర్మించిన ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి చిరంజీవి అతిథిగా విచ్చేసి మాట్లాడారు. 'అమ్మానాన్నల తర్వాత నేను అమితంగా ఆరాధించే దైవం హనుమాన్. ఇది ఆయన నేపథ్యంతో కూడిన సినిమా కావడం నేను రావడానికి తొలి కారణమైతే, నా ముందు డైపర్‌లు వేసుకునే స్థాయినుంచి డయాస్ ఎక్కి మాట్లాడే స్థాయికి వచ్చిన తేజా ఇందులో హీరో కావడం మరొక కారణం. దర్శకుడు ప్రశాంత్‌వర్మ ఇంకో కారణం. హనుమ అంటే ఒక ఇన్‌స్పైరింగ్ పర్సనాలిటీ. థియేటర్లు తక్కువగా దొరికినా పర్లేదు. ఇది పరీక్షా సమయం. కంటెంట్ బావుంటే విజయాన్ని ఎవరూ ఆపలేరు' అని చిరంజీవి అన్నారు. 'చిరంజీవిగారునా జీవితంలో లేకపోతే నేను ఇక్కడ ఉండేవాడ్ని కాదు. నన్ను హీరోగా నిలబెట్టిన ప్రశాంత్‌వర్మ ఈ సినిమాతో నన్ను సూపర్‌హీరోని చేశాడు. రామ్‌చరణ్‌కి రాజమౌళీ, రవితేజకు పూరీజగన్నాథ్, ఈ తేజాకు ప్రశాంత్‌వర్మ అని సగర్వంగా చెబుతున్నా. నేను ఉత్సవవిగ్రహాన్ని మాత్రమే. మూలవిరాత్ ప్రశాంత్‌వర్మ..' అని హీరో తేజా అన్నారు. 'సినిమా తీయడం పెద్ద యుద్ధం. ఈ యుధంలో నేను వాడిన ఆయుధం తేజా. ఇది హనుమంతులవారి కథ కాదు. ఒక సామాన్యుడికి ఆంజనేయ శక్తులొస్తే ధర్మంకోసం ఎలా పోరాడాడు అనేది ఈ కథ' అని దర్శకుడు ప్రశాంత్ వర్మ చెప్పారు.

# పవన్ కళ్యాణ్ ఓజి చిత్రంపై పుకార్లు అబద్ధం



పవన్‌కల్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో డి.వి.వి దానయ్య నిర్మిస్తోన్న 'ఓజీ' చిత్రంపై వస్తున్న పుకార్లను నిర్మాణ సంస్థ ఖండించింది. సినిమా నిర్మాణ బాధ్యతలు వేరే ప్రొడక్షన్ హౌస్ చేతికి వెళ్లాయంటూ జరుగుతున్న ప్రచారంపై చిత్ర నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ స్పందించింది. 'ఓజీ' మా సినిమా. ఎప్పటికీ మాదే. ఈ సినిమా ఎలా ఉండబోతుందో మాకు స్పష్టత ఉంది. ఆ దిశగా ముందుకు సాగుతున్నాం. ఆకలితో ఉన్న చిరుత దేనిని వదిలిపెట్టదు' అని ట్వీట్ చేసింది. జపాన్, ముంబై బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతోంది. పవన్ సరసన ప్రియాంకా ఆరుల్ మోహన్ కథానాయికగా కనిపించనున్నారు. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, ప్రకాశ్ రాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పవన రాజకీయాలతో బిజీగా ఉండటం వల్ల షూటింగ్ కాస్త ఆలస్యమవుతోంది. ఇప్పటికే 60 శాతం చిత్రీకరణ పూర్తైనట్లు సమాచారం. గత ఏడాది హంగ్రి చీతా పేరుతో విడుదల చేసిన గ్లింప్స్ ఎంతగా ఆదరణ పొందిందో తెలిసిందే!




# నేడు గుంటూరుకారం ప్రీరిలీజ్ వేడుకలు


గత రెండ్రోజులుగా నిరుత్సాహంలో ఉన్న మహేష్ అభిమానులకు 'గుంటూరు కారం'మేకర్స్ శుభవార్త చెప్పారు. ఈ నెల 12న సంక్రాంతి కానుకగా విడుదల కానున్న ఈ చిత్రంలో ప్రీ రిలీజ్ వేడుక ఆరో తేదీన హైదరాబాద్‌లో జరగాల్సి ఉంది. కానీ పోలీస్ అనుమతులు,

సెక్యూరిటీ కారణాల వల్ల వాయిదా పడింది. మరో రోజు హైదరాబాద్‌లోనే నిర్వహించాలని ప్రయత్నాలు చేశారు. కానీ తెలంగాణ ప్రభుత్వం నుంచి అనుమతి దక్కలేదు. దాంతో ఇప్పుడీ భారీ ఈవెంట్ గుంటూరులో చేయాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని నిర్మాత నాగవంశీ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. మంగళవారం గుంటూరు, నంబూరు క్రాస్ రోడ్స్ సమీపంలోని బహిరంగ ప్రాంగణంలో ఈ వేడుక నిర్వహించనున్నారు. రెండ్రోజుల క్రితం జరగాల్సిన ఈవెంట్ పోస్ట్‌పోన కావడంతో నిరుత్సాహపడిన అభిమానుల్లో ఈ వార్తతో ఉత్సహం రెట్టింపు అయింది.

త్రివిక్రమ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శ్రీలీల, మీనాక్షి చౌదరి నాయికలు. ప్రకాష్ రాజ్ , జగపతిబాబు, రమ్యకృష్ణ, ఈశ్వరీరావు కీలక పాత్రధారులు. తమన్ సంగీతం అందించారు. హారికా అండ్ హాసిని క్రియేషన్స పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించారు. సోమవారం విడుదలైన ట్రైలర్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే!

# సంక్రాంతిబరిలో అగ్రహీరోలు




మహేశ్ బాబు, నాగార్జున, వెంకీల చిత్రల విడుదలసంక్రాంతికి థియేటర్లు అన్నీ కళకళలాడనున్నాయి. చాలారోజుల తర్వాత సీనియర్ హీరోలు అయిన వెంకటేశ్, నాగార్జున.. సంక్రాంతి బరిలో పోటీకి దిగుతున్నారు. ఇక వీరితో సూపర్ స్టార్ మహేశ్ బాబు కూడా యాడ్ అయ్యారు. వీరితో పాటు కంటెంట్‌ను నమ్మి బరిలోకి దిగుతామంటూ యంగ్ టాలెంట్ తేజ సజ్జా, ప్రశాంత్ వర్మ కూడా సిద్ధమయ్యారు. ఇక సంక్రాంతి రేసులో నిలబడిన తెలుగు సినిమాలకే థియేటర్లు దొరకక ఇబ్బందులు పడుతుంటే.. ఒక తమిళ డబ్బింగ్ చిత్రం కూడా పోటీకి సిద్ధమయ్యింది.ముందుగా సంక్రాంతి బరిలో దిగనున్న అన్ని సినిమాల్లో 'గుంటూరు కారం'కే ఎక్కువగా హైప్ క్రియేట్ అయ్యింది. టాలీవుడ్‌లో మహేశ్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్‌కు ఒక రేంజ్‌లో క్రేజ్ ఉంది. ఇప్పటివరకు వీరి కాంబినేషన్‌లో రెండు సినిమాలు రాగా.. హ్యాట్రిక్ చిత్రంగా తెరకెక్కింది 'గుంటూరు కారం'. జనవరి 12న విడుదల కానున్న ఈ సినిమాలో మహేశ్ బాబుకు జోడీగా శ్రీలీల నటించింది. సెకండ్ హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి నటించింది. ప్రకాశ్ రాజ్, ఈశ్వరి రావ్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే 'గుంటూరు కారం'కు తమన్ అందించిన మ్యూజిక్.. ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. గుంటూరు కారం'తో పోటీ అయినా పరవాలేదని, తమ కంటెంట్ మీద తమకు నమ్మకంతో ఉందని అదే రోజు విడుదలకు సిద్ధమయ్యారు 'హనుమాన్' మేకర్స్. తేజ సజ్జా, ప్రశాంత్ వర్మ కాంబినేషన్‌లో తెరకెక్కిన ఈ మూవీ కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల అవ్వనుంది. తెలుగులో మొదటి సూపర్ హీరో సినిమాగా తెరకెక్కిన 'హనుమాన్'.. 'గుంటూరు కారం'కు పోటీగా థియేటర్లను దక్కించుకునే ప్రయత్నంలో ఉంది. ఇప్పటికే విడుదలయిన ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. అమృతా అయ్యర్, వరలక్ష్మి శరత్‌కుమార్, వినయ్ రాయ్.. ఈ మూవీలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జనవరి 12న పోటీలో నలిగిపోకూడదనే ఉద్దేశ్యంతో జనవరి 13న తన సినిమా 'సైంధవ్'ను విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు వెంకటేశ్. తన కెరీర్‌లో 75వ చిత్రంగా తెరకెక్కిన 'సైంధవ్'ను 'హిట్' ఫ్రాంచైజ్ ఫేమ్ శైలేష్ కొలను డైరెక్ట్ చేశాడు. ఇప్పటికే విడుదలయిన ఈ మూవీ ట్రైలర్ చూస్తుంటే సినిమాలో సెంటిమెంట్‌తో పాటు వయొలెన్స్, యాక్షన్ కూడా ఉండనుందని అర్థమవుతోంది. ఇక 'సైంధవ్'లో వెంకీ మామకు జోడీగా శ్రద్దా శ్రీనాథ్ నటించగా.. బేబీ సారా కీలక పాత్రలో కనిపించనుంది. ఆండ్రియా, ఆర్య, నవాజుద్దీన్ సిద్ధికీ.. ఇతర కీలక పాత్రలో కనిపించనున్నారు. వెంకటేశ్‌తో పాటు మరో సీనియర్ హీరో నాగార్జున కూడా ఈసారి సంక్రాంతిలో పోటీ ఇవ్వడానికి సిద్ధమయ్యారు. విజయ్ బిన్నీని దర్శకుడిగా పరిచయం చేస్తూ నాగ్ నటించిన చిత్రమే 'నా సామిరంగ'. ఈ మూవీ జనవరి 14న థియేటర్లలో విడుదలకు సిద్ధమయ్యింది.